జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
మంగళవారం | 26 | ఆగస్టు | 2025 | పేజీలు: 13

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

2



### అనంతగిరిని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడం

# ప్రభుత్వ లక్ష్యం



### రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్, సాంస్కృతిక పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 25(ప్రజా జ్యోతి):** అనంతగిరి పర్యాటక ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్ అండ్ సాంస్కృతిక, పురావస్తుశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. వికారాబాద్ జిల్లా కు మంత్రి చేరుకున్నందున జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పూలమొక్క అందజేసి స్వాగతం పలికారు. పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణ రావు అనంతగిరి హరిత రిసార్ట్స్ తో పాటు అనంతగిరి వ్యూ టవర్ ప్రాంతాన్ని ప్రత్యేకంగా సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, హరిత హెూటల్ ను పైలెట్ ప్రాజెక్ట్ క్రింద పరిగణిస్తూ వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కు అప్పగించినట్లు తెలిపారు. ప్రైవేట్ రిసార్ట్స్ అందించే సౌకర్యాలకు ఏమాత్రం ..మిగతా 2లో





### ఘనంగా శ్రీ రామలింగేశ్వర స్వామి

## పల్లకి సేవ

స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి





**తాండూర్ ఆగస్టు 25 ప్రజాజ్యోతి:** తాండూర్ మండలం అల్లాపూర్ గ్రామంలో శ్రావణమాసం భజన సమప్తి కార్యక్రమాన్ని పురస్కరించుకొని శ్రీరామలింగేశ్వర స్వామి వారి పల్లకి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం జరిగిన ఈ ఉత్సవాలకు తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ..మిగతా 2లో



## పేద ప్రజల ఆరోగ్యానికి మరింత ప్రాధాన్యత

ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి

ప్రభుత్వ ఆసుపత్రిలో వాటర్ ఫిల్టర్ ప్లాంట్ ప్రారంభం

యాచారం, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి): పేద ప్రజల ఆరోగ్య సంక్షేమమే ప్రాధాన్యతగా భావించి ప్రజారోగ్యం కోసమై ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన చర్యలు చేపడుతుందని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఎంపీ నిధులతో ఆర్వో సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటుచేసిన 750 లీటర్ల పరిమాణం కలిగిన తాగునీటి శుద్ధీకరణ యంత్రాన్ని (వాటర్ ఫిల్టర్ ప్లాంట్) ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ..మిగతా 2లో

### మోండా డివిజన్‌ను అన్నివిధాలా

## అభివృద్ధి చేస్తాం..

కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్...




**సికింద్రాబాద్ ఆగస్టు 25 (ప్రజా జ్యోతి):** మోండా డివిజన్ ను అన్నివిధాల అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తామని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు.మోండా డివిజన్ రెజిమెంటల్ బజార్ లో సోమవారం1కోటి7లక్షల 50వేల నిధులతో ..మిగతా 2లో

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 25(ప్రజా జ్యోతి):** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 130 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, డి ఆర్ ఓ మంగ్లీ లాల్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచ కుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ రామలింగేశ్వర స్వామి పల్లకి సేవ

**మొదటి పేజీ తరువాయి...**

దర్శించుకున్నారు. శ్రావణమాస సమాప్తి ఆరాదన కార్యక్రమములు భజన మండలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏటా నిర్వహించే ఈ ఉత్సవాలకు గ్రామంలోని అందరి సహకారం ఉంటుందని భజన మండలి సభ్యులు, గ్రామ పెద్దలు చెప్పారు. ఆలయం కొచ్చిన భక్తులకు అన్నదాన, ప్రసాదం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకలలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి వైస్ చైర్మన్ రవి గౌడ్, తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉత్తమ్ చందు, నర్సయ్య గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉదయ భాస్కర్ రెడ్డి,గౌతాపూర్ రాజు రెడ్డి, స్థానిక గ్రామ పెద్దలు విజయ్ కుమార్, నర్సిములు, కిషోర్ గౌడ్, గోపాల్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, భజన మండలి సభ్యులు, మహిళ భక్తులు యువజన ప్రతినిధులు పాల్గొన్నారు.

## పేద ప్రజల ఆరోగ్యానికి మరింత ప్రాధాన్యత



**మొదటి పేజీ తరువాయి...**

ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ప్రారంభించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం కోసం వచ్చే ప్రతి ఒక్కరూ ఇబ్బందులు పడొద్దన్న ఉద్దేశంతోనే వాటర్ ప్లాంట్ ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు చెప్పారు. వైద్య సేవల కోసమై ఆస్పత్రిలోప్రభుత్వం మెరుగైన వసతుల్ని కల్పిస్తుందని అన్నారు. రానున్న రోజుల్లో ఆస్పత్రికి మరిన్ని మెరుగైన వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. శిథిలావస్థకు చేరుకున్న ఆస్పత్రి భవన పునర్నిర్మాణానికి మరమ్మతుల కోసం ప్రభుత్వం ద్వారా ఇప్పటికే రూ. 50 లక్షలు కేటాయించిందని చెప్పారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ నవీన్ కుమార్, వైద్యులు డాక్టర్ ప్రియాంక, ఆంగోత్ స్వామి, డీఈవో వెంకటేష్, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, బివన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ శేఖర్ రెడ్డి, రమావత్ శ్రీను నాయక్, ఆంగోత్ వెంకటేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మస్కు నరసింహ, మార్కెట్ డైరెక్టర్ గులాం అక్బర్, డిసిసి అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్, జిల్లా నాయకులు ఉప్పల్ భాస్కర్, రెడ్డి వెంకట్ రెడ్డి బ్రదర్స్, పాశం జయప్రకాష్, లిక్కి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అనంతగిరిని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడం

# ప్రభుత్వ లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి...**

తగ్గకుండా హరిత హోటల్ ను ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేయాలని మంత్రి స్పష్టం చేశారు. వచ్చే టూరిస్టులకు సౌకర్యం కల్పించాలని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించాలని , హ్యాండ్ ఓవర్ చేసి వచ్చే టూరిస్ట్ లకు మంచి ఆహారం, అత్యాధునిక సౌకర్యాలను కల్పించాలని ,యువతీ యువకులకు ఉపాధి కల్పించే విధంగా హరిత హోటల్ ను అప్పగించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ అభివృద్ధి ద్వారా వికారాబాద్, పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగావకాశాలు కల్పించడం తో పాటు, ప్రభుత్వానికి ఆదాయము చేకూర్చే విధంగా రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి తోడ్పడతాయని ఆశాభావం వ్యక్తం చేసారు. జిల్లా కలెక్టర్ తక్షణమే చర్యలు తీసుకొని, హరితహోటల్ ను అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని సూచించారు. పర్యాటక దృష్టిలో వికారాబాద్కి ఉన్న ప్రత్యేకతను ఉపయోగించుకొని, అనంతగిరి పర్వతాల



అందాలు, హరిత రిసార్ట్స్ సౌకర్యాలు, వ్యూ టవర్ కు ఆకర్షితులవుతారని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ ,టూరిజం ఈ డి ఉపేందర్ రెడ్డి, డి ఇ హనుమంత్ రెడ్డి, కాంట్రాక్టర్ ప్రసాద్ ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాకు న్యాయం చేయండి: తుమ్మలూరు రైతు ఆవేదన

**డ్రైనేజ్ వాటర్తో నాశనమవుతున్న పంట పొలాలు**

**ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు**

**బిటిఆర్ మ్యాక్ పై చర్యలు తీసుకోవాలి**

**తుమ్మలూరు రైతు దుర్గాప్రసాద్**



**మహేశ్వరం, ఆగస్టు 25,(ప్రజా జ్యోతి):** నాకు న్యాయం చేయాలని తుమ్మలూరు రైతు దుర్గా ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. మహేశ్వరం నియోజకవర్గం తుమ్మలూరు గ్రామానికి చెందిన దుర్గా ప్రసాద్ రైతు పొలంలోకి మ్యాక్ నుండి డ్రైనేజ్ వాటర్ రావడంతో పంట పొలాల పూర్తిగా నాశనం అవుతున్నాయని రైతు దుర్గాప్రసాద్ ఆందోళన వ్యక్తం చేశారు. సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా బి టి ఆర్ మేక్ నుండి వచ్చే డ్రైనేజ్ వాటర్ నా పంట పొలాల్లోకి డ్రైనేజ్ వాటర్ రావడంతో పంట పూర్తిగా నాశనం అయిందని దీంతో కొన్ని సంవత్సరాలుగా పంట వేయకుండానే ఉండాల్సి వస్తుందని రైతు ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో కలెక్టర్ కార్యాలయంలో అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేయడం జరిగిందని ఫిర్యాదు చేసినప్పుడు మాత్రమే డ్రైనేజ్ వాటర్ వదలకుండా ఉంటారని కొద్దిరోజుల తర్వాత మళ్లీ మామూలుగా డ్రైనేజ్ వాటర్ పొలంలోకి వదులుతారని ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోవడంలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మహేశ్వరం పోలీస్ స్టేషన్లో కూడా ఫిర్యాదు చేశానని ఆయన తెలిపారు. తన అధికారులు బి టి ఆర్ మ్యాక్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. నిర్లక్ష్యం చేస్తే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తానని దుర్గాప్రసాద్ తెలిపారు. రైతుల జీవితాలతో చెలగాటమాడుతున్న బి టి ఆర్ మ్యాక్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# మోండా డివిజన్ ను అన్నివిధాలా అభివృద్ధి చేస్తాం ..

**మొదటి పేజీ తరువాయి...**

నిర్మించనున్న సిసి రహదారుల పనులకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే,మల్కాజ్ గిరి ఎంపి ఈటెల రాజేందర్,స్థానిక కార్పొరేటర్ కొంతం దీపిక లతో కలసి భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు కంటోన్మెంట్ నియోజకవర్గ చరిత్రలో రాష్ట్ర విభజనకు ముందు,తరువాత అధిక నిధులు మంజూరు కాలేదని,ముఖ్యమంత్రి తన అభ్యర్థన మేరకు ప్రత్యేక చొరవ చూపి అదనపు నిధులను కేటాయిస్తున్నారని తెలిపారు.ఇందులో భాగంగా మోండా డివిజన్ లో సిసి రోడ్లు,భూగర్భ డ్రైనేజీ పనులకు 2కోట్ల70లక్షల రూపాయల నిధులు మంజూరయ్యాయని ఆయన తెలిపారు.ఈ నిధుల నుండి1కోటి 7లక్షల 50వేల రూపాయల నిధులతో సిమెంట్ రోడ్లకు భూమి పూజ చేసినట్లు తెలిపారు.మోండా డివిజన్ ను గ్రేటర్ హైదరాబాద్



పరిధిలో అభివృద్ధి విషయంలో అగ్రగామిగా నిలుపడమే కాకుండా ఆదర్శవంతంగా ఉండేందుకు కూడా తాను కృషి చేస్తానని తెలిపారు.గణపతి నవరాత్రుల అనంతరం మోండా డివిజన్ లో వారం రోజులపాటు బస్తీలలో పాదయాత్ర నిర్వహించి ఆయా బస్తీలలో నెలకొన్న సమస్యలను ప్రజల ద్వారా తెలుసుకుని అదనపు నిధులు తీసుకువచ్చి డివిజన్ ను అభివృద్ధి చేస్తానని తెలిపారు.అదనపు నిధుల మంజూరుకు ప్రత్యేక చొరవ చూపిన ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రెజిమెంటల్ బజార్ లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వచ్చే శనివారం స్కూల్ షూస్ అందజేస్తానని తెలిపారు.అదేవిధంగా రెజిమెంటల్ బజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సమస్యలను తెలుసుకోవటానికి వెళ్ళిన ఎమ్మెల్యేకు10వ తరగతిలో సైన్స్ పాఠాలు బోధించిన నిర్మల టీచర్ అదే పాఠశాలలో పనిచేస్తుండడంతో ఆమెను కలిసి శాలువాతో సన్మానించి ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు నాగేష్ యాదవ్,బద్రీనాథ్ యాదవ్,సంతోష్ యాదవ్,టెంపుల్ కమిటీ చైర్మన్ లు అరవింద్ యాదవ్,గౌరీ శంకర్,వెంకట్రాజు,శ్రీనాథ్,బాబురావు ముదిరాజ్,నందికంటి రవి,బాబూరావు,అజయ్ కుమార్,ధనలక్ష్మి,వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా అందించడంలో

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

### తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్



**కోడంగల్ ఆగస్టు 25 ప్రజా జ్యోతి న్యూస్ :** రైతాంగానికి సరిపడా యూరియా అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యావని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి గంటి కుమార్ అన్నారు, సోమవారం తెలంగాణ రైతు సంఘం పిలుపులో భాగంగా కోడంగల్ లోని మండల తహసీల్దార్ విజయ్ కుమార్ కు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మెమొరండం అందించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోడంగల్ నియోజకవర్గంలో ఫర్టిలైజర్ వ్యాపారులు యూరియా కొరతా సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తున్నారన్నారు, యూరియా కావాలంటే ఇతర మందులు తీసుకుంటేనే యూరియా ఇస్తున్నారన్నారు, ఒక్కొక్క యూరియా బస్తాపై 50 నుంచి వంద రూపాయలకు పైగా వసూలు చేస్తున్నారన్నారు, వరి నాట్లు వేయడం పత్తి, కంది పంటలకు వర్షాలు పడడంతో యూరియా అత్యవసరం కావడంతో అధిక ధరలు వేచించి బ్లాక్ లోను కొనుగోలు చేస్తున్నారన్నారు, కోడంగల్ లో ఫర్టిలైజర్ డీలర్లు జీరో వ్యాపారం చేస్తున్నారన్న సమాచారం ఉన్న వ్యవసాయ అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శించారు, రైతులు డి ఏ పి, యూరియాను అధికంగా కొనుగోలు చేస్తుంటారని దృష్టిలో పెట్టుకొని వ్యాపారులు తమ ఇష్టరాజ్యంగా అధిక ధరలకు విక్రయించి దండుకుంటున్నారన్నారు, ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి సరిపడా యూరియా అందించడంలో ఘోరంగా విఫలమైందన్నారు,తెలంగాణ రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర బిజెపి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఉన్నా రాష్ట్ర రైతాంగానికి ఒరిగిందేమీ లేదని విమర్శించారు, సరిపడ్డ యూరియా రాకపోవడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు,రాష్ట్ర ప్రభుత్వం కూడా యూరియాపై పోరాడకుండా కండ్లప్పగించి చూస్తూ, రైతులను ఇబ్బందులు పెట్టడం ఏంటని ఆయన ప్రశ్నించారు, సరిపడా యూరియాను అందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో ఆశమ్మ. రాజు నాయక్. శైలజ.శంకర్ నాయక్. భాబ్యా నాయక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించాలి



**ధారూర్ ఆగస్ట్ 25(ప్రజా జ్యోతి)** స్థానిక ప్రజల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు బీజేపీ మండల అధ్యక్షులు రాజు నాయక్ అధ్యక్షతన ధారూర్ మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కు మెమోరాండం ఇవ్వడం ఇచ్చారు.ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు కోకట్ మాధవ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మండల ప్రభారీ కోటిగారి శివరాజ్, సీనియర్ నాయకుడు పాండు గౌడ్,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు వివేకానంద రెడ్డి,సి.రాములు అసెంబ్లీ కో ఆర్డినేటర్ వడ్ల నందు,అసెంబ్లీ కన్వినర్ శ్రీధర్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి రాజేందర్ గౌడ్,జిల్లా కార్యవర్గ సభ్యులు రమేష్,రవీందర్ గౌడ్ కృష్ణ ఏయంసి మాజీ చైర్మన్ కావలి అంజయ్య, స్థానిక సంస్థల జడ్పీటీసీ మండల ఇంచార్జి వెంకటయ్య,బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు సాయి గౌడ్,బీజేవైఎం జిల్లా కార్యదర్శి నవభారత్ రెడ్డి,బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు గోపాల్, రాఘవేందర్ గౌడ్,ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి శ్రీకాంత్,మాజీ సర్పంచ్ లు సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్కాలర్షిప్స్ ప్రభుత్వం ఇచ్చే బిక్ష కాదు విద్యార్థుల హక్కు




### పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలి

### ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుర్వ మహిపాల్

**చేవెళ్ల ఆగస్టు 25(ప్రజా జ్యోతి):** రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న రూ. 8,300 కోట్ల స్కాలర్‌షిప్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుర్వ మహిపాల్ అన్నారు. సోమవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చేవెళ్ల నగర కార్యదర్శి హారిక ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుర్వ మహిపాల్ పాల్గొని మాట్లాడుతూ... స్కాలర్‌షిప్ అనేది ప్రభుత్వ భిక్ష కాదని, విద్యార్థుల హక్కు అని అన్నారు. రాష్ట్రంలో విద్యారంగ సమస్యలతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా వ్యవహరిస్తు ఒదన్నారు.రాష్ట్రంలోని వేలాది మంది పేద, మధ్య తరగతి విద్యార్థులు స్కాలర్‌షిప్ అందక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఫీజుల కట్టలేని స్థితిలో ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయన్నారు. బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పట్టించుకోకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రికి ఎన్నికల సమయంలో మాత్రమే విద్యార్థులు గుర్తు కొస్తారు కానీ అధికారం వచ్చినంక విద్యార్థులు గుర్తుకురారని ఆరోపించారు. ప్రభుత్వం ఇకనైనా విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని రాష్ట్రంలో గురుకులాల్లో ఫుడ్ పాయిజన్లు అవుతున్న పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. సంక్షేమ వసతి గృహాలకు పక్క భవనాలు లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని రాష్ట్రంలో పాఠశాలల నుంచి కళాశాలలో వరకు ఉన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాబోయే రోజుల్లో విద్యావ్యవస్థ నిర్లక్ష్యం చేస్తే మరో ఉద్యమానికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు. స్కాలర్షిప్స్ మీరిచ్చే బిక్ష కాదు అది మా హక్కు అని అది విడుదల చేయకపోతే మీ ప్రభుత్వాన్ని గదేదించడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద, హరికృష్ణ, మణిదీప్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు

## ముఖచిత్రం ద్వారా పెన్షన్ అందించడం జరుగుతుంది

### - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 25( ప్రజా జ్యోతి):** జిల్లా లో ఉండే పెన్షన్ దారులకు ముఖ చిత్రం ద్వారా పెన్షన్ అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. సోమవారం సమీ కృతకార్యాలయాల సముదాయంలో సమావేశం హాలు నందు బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లకు మొబైల్ ఫోన్ లను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 194 మంది బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లను ఎంపిక చేయడం జరిగిందని, వీరందరికి మొబైల్ ఫోన్ లు అందించడం జరుగుతుందన్నారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు అందించే ఆసరా పెన్షన్ లకు సంబంధించి మొబైల్ ఫోన్ సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. మొబైల్ ఫోన్ తో పెన్షన్ దారుల యొక్క ముఖ చిత్రాన్ని ఫోటో ద్వారా పెన్షన్ అందించేందుకు సౌకర్యంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ హార్స్ చౌదరి, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, అడిషనల్ డి ఆర్ డి ఓ సెర్ఫ్ నర్సిములు, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

## ఏర్పుమల్ల పాఠశాల పర్యవేక్షణ



**బొంరాస్ పెట్ ఆగస్టు 25 ప్రజాజ్యోతి:** మండల విద్యాశాఖాధికారి హరిలాల్ ఏర్పుమల్ల ప్రాథమికోన్నత పాఠశాలను సోమవారం రోజు సందర్శించారు. పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ అమలు పర్యవేక్షణ చేశారు. పాఠశాల వివిధ రికార్డులు మరియు ఉపాధ్యాయుల సమయపాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. నిర్వాహకులకు సూచనలు చేశారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.

## పశువుల షెడ్డు ప్రారంభం



**బొంరాస్ పెట్ ఆగస్టు 25 ప్రజా జ్యోతి:** బొంరాస్ పెట్ మండల పరిధిలోని బురాన్పూర్ గ్రామానికి చెందిన రాములు కు ఎన్ఆర్ఈజీఎస్ నిధుల కింద నిర్మాణం చేసిన పశువుల షెడ్డును ఎన్నాఇజిఎస్స్ రాష్ట్ర సభ్యులు నర్సింలు గౌడ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సన్నకారు రైతులు అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ జయ కృష్ణ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్ రాములుగౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లేశం మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రామ్ రెడ్డి,బాలరాజు గౌడ్ భీమయ్య గౌడ్,సూర్య ప్రకాష్ గౌడ్ గణపురం వెంకటయ్య గౌడ్, కామినిపల్లె రాములు, సుదర్శన్ గౌడ్,మాటూరు బందప్ప, కోట్ల మొగలయ్య గౌడ్, మరియు ఎంపీడీవో వెంకన్న గౌడ్, తదితరులు పాల్గొన్నారు

## మట్టి వినాయకులను పూజిద్దాం కాలుష్యాన్ని రక్షిద్దాం

**- దండుగుల మల్లికార్జున్**



**సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఆగస్టు 25 (ప్రజా జ్యోతి) :** మట్టి వినాయకులను పూజిద్దాం... కాలుష్యాన్ని రక్షిద్దామని కాంగ్రెస్ పార్టీ రాంగోపాల్ పేట్ డివిజన్ అధ్యక్షులు దండుగుల మల్లికార్జున్ అన్నారు. సోమవారం సికింద్రాబాద్ నాలా బజార్ లోని ప్రభుత్వ పాఠశాలలో డిసిసి ఉపాధ్యక్షులు కటారి మహేష్ కుమార్ యాదవ్ తో కలిసి విద్యార్థులకు మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ.... మట్టి వినాయకులను పూజించడం అంటే ప్రకృతిని పూజించడం అన్నారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు నాగరాజు నాయకులు టంక్ శ్రీనివాస్, ఓరం నవీన్, రఘు యాదవ్, యాదగిరి, హరి, నోమన్, రఘు ముదిరాజ్, రవి యాదవ్, విజయ్, సతీష్, నరేష్, వంశీ, తదితరులు పాల్గొన్నారు

# వండర్ బుక్ ఆఫ్ రికార్డ్సులో మహాలక్ష్మయ్యకు చోటు



**జూబ్లీహిల్స్,ఆగస్టు25(ప్రజాజ్యోతి) :** ప్రతిష్టాత్మక ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్, ఆరోగ్య డైట్ ఫౌండర్ పూడి డి మహాలక్ష్మయ్య (లక్ష్మణ్) చోటు దక్కించుకున్నట్లు ఈ సంస్థ భారత ప్రతినిధి బింగి నరేందర్ గౌడ్ పేర్కొన్నారు. కరోనా టైమ్ లో ఈ వైరస్ వ్యాప్తి, జాగ్రత్తలపై అవగాహన కల్పించేలా పాటలు రాసి కంపోజ్ చేసి మంచి గుర్తింపు పొందారు. మహాలక్ష్మయ్య. తాజాగా ఆయన ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య డైట్ ఫౌండర్ మహాలక్ష్మయ్య, డాక్టర్ వెంకటకృష్ణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంట ర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇండియా ప్రతి నిధి బింగి నరేందర్ గౌడ్ మాట్లాడుతూ ఇంటర్నేష నల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ 170 దేశాల్లో ఏటా జనవరిలో ఈ పుస్తకాన్ని ప్రచురిస్తుంటుంది. 2010లో స్థాపించిన ఈ సంస్థ ద్వారా మన దేశంలో ఎంతోమంది ప్రముఖులకు అవార్డ్స్ అందించాం. మాకు ఇండియాలో 64 బ్రాంచెస్ ఉన్నాయి. రజినీకాంత్, అమితాబ్ బచ్చన్, ఎస్పీ బాలు, దాసరి నారాయణరావు...ఇలా ఎంతోమంది ప్రముఖులకు మా సంస్థ అవార్డ్స్ ఇచ్చాం. ఇప్పుడీ ఘనత మన తెలుగు వారు ఆరోగ్య డైట్ ఫౌండర్ పుడి మహాలక్ష్మయ్య గారికి దక్కడం సంతోషంగా ఉంది. ఆయన దాదాపు 90 వేల 600మందికి ఆరోగ్య డైట్ ద్వారా షుగర్, పీసీఓడీ వంటి వివిధ రకాల అనారోగ్యాల నుంచి ఉపశమనం కలిగించారు. దీన్ని ఒక సేవగా కూడా ఆయన చేశారు. డబ్బులు లేని వారికీ చికిత్స అందించారు. ఇవన్నీ చూశాక ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు కల్పించాం అన్నారు. ఆరోగ్య డైట్ ఫౌండర్ పూడి డి మహాలక్ష్మయ్య (లక్ష్మణ్) మాట్లాడుతూ ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు దక్కడం గర్వంగా ఉంది. దీన్ని ఒక గౌరవంగా, బాధ్యతగా భావిస్తున్నా. ఈ ఘనతతో ప్రపంచానికి మా ఆరోగ్య డైట్ గురించి, నా గురించి తెలిసే అవకాశం ఏర్పడింది. మా ఆరోగ్య డైట్ ద్వారా లక్షలాది మందిని ఆరోగ్యవంతులను చేశాం. మనం పుట్టాక ఏదో ఒక మంచి పనిచేయాలంటారు.

## రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలి

**పెండింగ్లో ఉన్న కమిషన్ వెంటనే విడుదల చేయాలి**

**తాండూరు సబ్ కలెక్టర్కు వినతిపత్రం అందజేసిన డీలర్లు**



**తాండూర్ ఆగస్టు 25( ప్రజా జ్యోతి)** రీసెంట్లీ రా సమస్యలను వెంటనే పరిష్కరించాలని తాండూర్ సబ్ డివిజన్ పరిధిలో గల రేషన్ డీలర్లు తాండూర్ సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ కు వినతిపత్రం సమర్పించారు.సోమవారం రోజు తాండూర్ డివిజన్ కు సంబంధించిన రేషన్ డీలర్లు సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు రమేష్ సింగ్, ప్రకాష్, అంజప్ప రేషన్ డీలర్లు మాట్లాడుతూ గత ఐదు నెలలుగా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న మాకు రావాల్సిన కమిషన్ వెంటనే విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ ను కోరినట్లు చెప్పారు.అదేవిదంగా తాండూర్ డివిజన్ పరిధిలోని యాలాల్,పెద్దేముల్ బషీరాబాద్, తాండూర్, తాండూర్ తహశీల్దార్ కార్యాలయ వద్ద నిరసన వ్యక్తం చేసిన అనంతరం వినతి పత్రాలను అందించామని చెప్పారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం రేషన్ డీలర్లు ప్రతినెల ప్రభుత్వం ద్వారా సరఫరా అవుతున్న సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎప్పటికప్పుడు విజయవంతం చేశామని గుర్తు చేశారు. కానీ గత ఐదు నెలలుగా ప్రభుత్వం మాకు చెల్లించాల్సిన కమిషన్ విడుదల చేయకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు నెలల బియ్యం పంపిణీ కోసం 12 గంటలకు పైగా శ్రమించామని చెప్పారు. ఐదు నెలలుగా కమిషన్ రాకపోవడంతో మేము ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నామని ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కు చెందిన పలువురు రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా కొరత తీర్చాలి

**మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్**







**మోమిన్ పేట్ ఆగస్టు(25) ప్రజా జ్యోతి )** రైతులు ఎదుర్కొంటున్న యూరియా కొరతను తీర్చాలని మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మోమిన్ పేట్ మండల కేంద్రంలో పిఎసిఎస్ కార్యాలయం వద్ద యూరియా కోసం క్యూ లైన్లలో ఇబ్బంది పడుతున్న రైతులను అడిగి తెలుసుకున్నారు.మండల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి రాష్ట్రంలో నెలకొన్న యూరియా కొరతను తీర్చేలా ప్రభుత్వానికి మేలుకొలుపు అయ్యేలా చూడాలని కోరుతూ వినతి పత్రం అందజేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కెసిఆర్ పాలనలో ప్రతీ సీజన్ లో అధికారులతో సమీక్షలు చేస్తూ విత్తనాలు, ఎరువులు, కరెంట్ మరియు ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేశారన్నారు. రైతులు తమ పొలం పనులను సైతం పక్కనపెట్టి యూరియా కోసం రోడ్ ఎక్కుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.యూరియా లేక రైతులు ఇబ్బందులు పడుతుంటే, యూరియా కొరత లేదని అధికారులు తప్పుడు ప్రకటనలు చేస్తూ రైతులను గందరగోళానికి గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు యూరియా కోసం పడుతున్న కష్టాలను దృష్టిలో ఉంచుకొని ఇప్పటికైనాహాౌప్రభుత్వం వెంటనే ఎరువుల కొరత తీర్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వెంకట్, మాజీ సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, అంజయ్య, శ్రీనివాస్ రెడ్డి, సత్తిరెడ్డి, టిఆర్ఎస్ నాయకులు బిచ్చన్న, మల్లేశం,మానేయ్య, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్‌లోని వరద కలువపై అక్రమ నిర్మాణాలపై

# రెవెన్యూ అధికారులు కొరడా

**వరద కాలువలపై అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవు**

**- తహసీల్దార్ రవీందర్ దత్**

రాజేంద్రనగర్, ఆగస్టు 25 (ప్రజా జ్యోతి) వరద కాలువలపై అక్రమ నిర్మాణాలు ఇచ్చే పడితే చర్యలు తప్పవని శంషాబాద్ తహసీల్దార్ రవీందర్ దత్ హెచ్చరించారు.రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం నర్కుడ రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 318 లో ఉన్న వరద కాలువను కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించి అక్రమంగా అడ్డుకట్టలు వేసి నిర్మిస్తున్నారని ఫిర్యాదు రావడంతో సోమవారం శంషాబాద్ తహసీల్దార్ రవీందర్ దత్ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు అక్కడికి వెళ్లి వరద కాలువలపై నిర్మించిన అక్రమ నిర్మాణాలను పరిశీలించి జెసిబి తో అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ భూములు వరద కాలువలు ఎవరు ఆక్రమించిన అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు నిబ్బందులకు లోబడే వ్యాపారం చేయాలే కానీ ప్రభుత్వ భూములు ఆక్రమించిన తేలితే క్రిమినల్



కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. శంషాబాద్ మండలం నర్కూడ రెవెన్యూ పరిధిలోని 318 సర్వేనెంబర్ లో ఉన్న వరద కాలువను కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించారని ఫిర్యాదు రావడంతో ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించడం జరిగిందన్నారు. వర్దకాలువకు కొందరు గుర్తుతెలియని రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమంగా ఫ్రీ కాస్ట్ వాళ్ళ నిర్మించాలని వాటిని జెసిబి లతో పూర్తిగా తొలగించడం జరిగిందన్నారు. అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిని వివరాలు సేకరిస్తున్నామని వారి వివరాల ఆధారంగా కేసులు నమోదు చేస్తామని



హెచ్చరించారు. శంషాబాద్ మండల పరిధిలో ప్రభుత్వ భూములలో వరదాకాలో ఎవరు అక్రమ నిర్మాణాలు చేపట్టిన నేరుగా శంషాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని తహసీల్దార్ రవీందర్ దత్ సూచించారు.ఈ కార్యాలయంలో శంషాబాద్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ కృష్ణ, సారిక, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల కమిషన్ వెంటనే విడుదల చేయాలి.



మోమిన్ పెట్ ఆగస్టు 25(ప్రజా జ్యోతి ) రేషన్ డీలర్ల కమిషన్ వెంటనే విడుదల చేయాలని మన రాష్ట్ర నాయకత్వం ఆదేశానుసారం మనకు రావలసిన ఐదు నెలల కమిషన్ డబ్బులు ఇప్పటి వరకు ప్రభుత్వం విడుదల చేయకపోవడం బాధాకరమని జిల్లా అధ్యక్షులు ఎస్ జుకా రెడ్డి అన్నారు సోమవారం మోమిన్ పెట్ మండల తాసిల్దార్ కార్యాలయంలో ఉప తాసిల్దార్ సురేష్ కుమార్ కు రేషన్ డీలర్ల కమిషన్ కోసం వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రేషన్ డీలర్ల కమిషన్ విడుదల చేయకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు వచ్చే సెప్టెంబర్ 2025 నెల బియ్యం పంపిణీ చేయడం ప్రతి రేషన్ డీలర్లకు ఆర్థికంగా చాలా ఇబ్బందికరంగా మారిందని మనకు రావాల్సిన డబ్బులు విడుదల కోసం మన రాష్ట్ర నాయకత్వం ప్రభుత్వం కు తెలియ చేస్తూనే ఉందని మన బాధలు ప్రభుత్వం కు తెలిసే విధంగా డీలర్ లు అంతా కలిసి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగిందని అన్నారు ప్రభుత్వం రేషన్ డీలర్ల కమిషన్ ఇవ్వకపోవడం ఎంతవరకు సమంజసం అని అన్నారు ఆర్డీవో కు వినతిపత్రం అందజేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల ఇతరులు పాల్గొన్నారు

## ప్లాట్లు కోల్పోతున్నాం పరిహారం ఇచ్చి న్యాయం చేయండి

**ప్రజావాణిలో ప్లాట్లు కోల్పోతున్న వారికి పరిహారం ఇప్పించాలని ఆర్డీవోకు వినతిపత్రం**



చేవెళ్ల ఆగస్టు 25(ప్రజా జ్యోతి): బీజాపూర్ రహదారి విస్తరణలో భాగంగా చేవెళ్లలో నిర్మిస్తున్న బైపాస్ రోడ్డులో ప్లాట్లు కోల్పోతున్న తమకు పరిహారం ఇచ్చి న్యాయం చేయాలంటూ బాధితులు సోమవారం చేవెళ్ల ఆర్డీఓ కార్యాలయంలో ప్రజా వాణిలో వినతిపత్రం అందజేశారు. సర్వేనెంబర్ 89,90లలో 2016లో లక్ష్మీ నగర్ పేరిట వెంచర్ చేయగా తాము ప్లాట్లు కొనుగోలు చేసినట్లు వారు తెలిపారు. 2018లో బీజాపూర్ రహదారి విస్తరణ కోసం నోటిఫికేషన్ జారీ చేశారని పేర్కొన్నారు. తాము కొనుగోలు చేసిన ప్లాట్లు బైపాస్ రహదారి కోసం సేకరిస్తున్నప్పటికి పరిహారం మాత్రం అందలేదన్నారు. ఎనిమిదేళ్లుగా పరిహారం కోసం ఎదురుచూస్తున్నట్లు బాధితులు తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వ మార్కెట్ విలువ ప్రకారం పరిహారం చెల్లించి న్యాయం చేయాలని బాధితులు కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో బాధితులు భూపాల్ రెడ్డి, బస్వరాజ్, సందీప్ కుమార్, వేణు, సుదర్శన్ రెడ్డి, శివకుమార్, రాజేందర్ రెడ్డి, గోవర్ధన్, సుదర్శన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, లక్ష్మణ్, ఫర్హాన్, జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మద్యం తయారీ విక్రయాలలో ప్రభుత్వ నిబంధనలను పాటించాలి



**డిస్టిలరీని తనిఖీ చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావు**

వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 25(ప్రజా జ్యోతి): వికారాబాద్ జిల్లా పూడూరు మండలం కంకల్ గ్రామంలో బృందావనం స్పిరిట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ డిస్టిలరీస్ ని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సోమవారము తనిఖీ చేశారు. హెూల్డింగ్ ట్యాంక్స్, బ్లెండింగ్ యూనిట్, బాటిల్ ఫిల్లింగ్, సీసీ కెమెరాలు కమాండ్ కంట్రోల్ సెంటర్ తో అనుసంధానం, ట్రాక్ అండ్ ట్రేస్ సిస్టం ను క్షుణ్ణంగా పరిశీలించారు. మద్యం తయారీ, ఉత్పత్తి, సరఫరా, లేబ్లింగ్, మద్యం తయారీకి చెందిన ముడి సరుకు, ఇతర సాంకేతికపరమైన తదితర అంశాలపై పూర్తి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. మద్యం తయారీ, విక్రయాల్లో ప్రభుత్వ నియమావళిని కచ్చితంగా పాటించాలని, పర్యావరణానికి హాని కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, కంపెనీ యాజమాన్యానికి ఆదేశించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని నాణ్యత ప్రమాణాలు తప్పక పాటించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి



మాట్లాడుతూ.. నిబంధనలకు అనుగుణంగా మద్యం తయ్యారీ చేస్తున్నరా లేదా అనే విషయాలు ఆరా తీసేందుకే కంపెనీలో ఆకస్మిక తనిఖీలు చేశామని రికార్డులు కూడా పరిశీలించామని అన్నారు. డిస్టిలరీలు, బేవరేజ్ లో లిక్కర్ తయారీకి ముడి సరుకు దగ్గర నుంచి బాటిల్ బయట వచ్చే వరకు ఆబ్కారీ శాఖ అధికారుల పర్యవేక్షణ ఎలా ఉంది? మద్యాన్ని భర్తీ చేసే క్రమంలో లేబ్లింగ్ ఎలా చేస్తున్నారు ముడి సరుకు, ఉత్పత్తి అవుతున్న మద్యం, అక్కడ నుంచి డిపోలకు సరఫరా అవుతున్న లిక్కర్ రికార్డులను పరిశీలించినట్లు వెల్లడించారు . ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ విజయభాస్కర్, అసిస్టెంట్ కమీషనర్ డి శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ మమత ఉమెన్స్ క్లినిక్ ఏర్పాటు అభినందనీయం

**ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**



అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 25 (ప్రజా జ్యోతి) హయత్ నగర్ కుంట్లూరు రోడ్డులోని బృందావన్ కాలనీలో డాక్టర్ మమత ఉమెన్స్ క్లినిక్ ఏర్పాటు చేయడం అభినందనీయమని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. నిర్వాహకులు డాక్టర్ మమత నార్కట్ పల్లి,శివ కుమార్ లతో కలిసి సోమవారం ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల అనారోగ్య సమస్యల పరిష్కారం కోసం బృందావన్ కాలనీలో ఏర్పాటు చేయడం అభినందించమని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జక్కి అనసూయ స్వామి, నార్కట్ పల్లి పోచయ్య జంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జేపీ ,దర్గా బైపాస్ రోడ్డులో ఫ్లై ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని వినతి పత్రం.

**ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన రంగాపూర్ గ్రామస్తులు.**



**నందిగామ, ఆగష్టు 25 (ప్రజా జ్యోతి):** కొత్తూరు వైజాగ్ నుంచి జెపి దర్గా బైపాస్ రోడ్డు వరకు ఎంతోమంది ప్రాణాలు కోల్పోవడం తో పాటు అంగవిహీనులుగా మారారని అందుకుగాను జేపీ దర్గా బైపాస్ రోడ్డుపై ఫ్లై ఓవర్ బ్రిడ్జిని నిర్మించాలని రంగాపూర్ గ్రామస్తులు సోమవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు నవపేట్ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ కొత్తూరు వై జంక్షన్ నుంచి జెపి దర్గా ప్రధాన కూడలిలో ఇప్పటివరకు రోడ్డు ప్రమాదాలు సంభవించి ఎంతోమంది ప్రాణాలు కోల్పోవడం తోపాటు యువకులు అంగ విహీను లుగా మారారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో జెపి దర్గా కు వెళ్లే దారిలో ఫ్లై ఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలని ఆయన ఎమ్మెల్యేకు ఇచ్చిన వినతి పత్రంలో కోరారు. వినతి పత్రం సమర్పించిన వారిలో నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగ నరసింహులు, మాజీ సర్పంచ్ రాజు నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగేందర్, శ్రీను నాయక్,రూప్ సింగ్, శివయ్య, రాధాకృష్ణ, కల్వకోలు శేఖర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత.

**మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ**




**సికింద్రాబాద్ ఆగష్టు 25 (ప్రజా జ్యోతి)** మట్టి వినాయక విగ్రహాలతో పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని సికింద్రాబాద్ ఎమ్మెల్యే,మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ అన్నారు.సీతాఫలమండీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం జి హెచ్ ఎం సి ఆద్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ప్రజల్లో సైతం పర్యావరణ అనుకూల విధానాలకు స్పందన లభిస్తోందని అన్నారు.వినాయక చవితి ఉత్సవాలకు అధికార యంత్రాంగం సహకరించాలని,అన్నీ ఏర్పాట్లు జరపాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. సికింద్రాబాద్ ప్రజలకు వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపారు.వినాయక చవితి వేడుకలను ప్రజలు ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు సామాల హేమ,కంది శైలజ,లింగాని ప్రసన్న లక్ష్మీ శ్రీనివాస్,పలువురు అధికారులు,నాయకులు పాల్గొన్నారు.

## ఇంద్ర పార్క్ దగ్గర బీసీ నాయకులు

# ఆర్ కృష్ణయ్య ధర్నా

**42% శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలి**
**బేరి రామచందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి,ఆగస్టు25 (ప్రజాజ్యోతి):** పార్లమెంట్ రాజ్యసభ మెంబర్ ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద 42 శాతం బీసీలకు రిజర్వేషన్ గురించి ధర్నా కు హాజరైన తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బృందం. ఆగస్టు 25 సోమవారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ,రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో కామారెడ్డి డిక్లరేషన్ 42 శాతం రిజర్వేషన్ గురించి ధర్నా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామ్ చందర్ యాదవ్ సహచర్లు కూడా పాల్గొని ధర్నాను సంఘీభావం తెలియజేస్తూ మద్దతు పలికారు. 33 జిల్లాల నుండి హైదరాబాద్ పట్టణం రాజధాని నుండి కూడా బీసీలు ముఖ్యంగా యువత మహిళలు పెద్దలు అభిమానులు పాల్గొని ధర్నా చౌక్ లో జై బీ సీ నినాదాలతో ముఖ్యమైన నాయకుల స్పీచ్ లతో ధర్నా చౌక్ ను దద్దరిల్ల చేయడం జరిగింది.మాజీ స్పీకర్ మధుసూదన చారి,బీసీ కమిషన్ మాజీ చైర్మన్ కృష్ణమోహన్ ,మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షులు భూమన్న యాదవ్, పార్టీల కతీతంగా బీసీ కులాల పెద్దలు 33 జిల్లాల నుండి పాల్గొనడం విశేషం.ధర్నా చౌక్ ధర్నా సమావేశంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బీసీలను ఉద్దేశించి ప్రసంగిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ రిజర్వేషన్ రాజకీయ ఆర్థిక సామాజిక విద్య వైద్యం న్యాయం కొరకు వెంటనే అమలు చేయాలని కోరడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర విసిఐ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ కామారెడ్డి డికెలేరేషన్42% రిజర్వేషన్ కల్పించాలని కోరడం జరిగింది ఆర్ కృష్ణన్న చేస్తున్న ధర్నాకు పూర్తి సంఘీభావం తెలియజేసి మద్దతు తెలియజేయడం జరిగిందిఈ కార్యక్రమంలో ఆర్ కృష్ణన్న తోపాటు,మాజీ స్పీకర్ మధుసూదనాచారి,మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్,మాజీ బీసీ కమిషన్ చైర్మన్ కృష్ణమోహన్, తెలంగాణ రాష్ట్ర విసి ఐక్య వేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, శేరిలింగంపల్లి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు అందెల సత్యనారాయణ యాదవ్. యువత కార్యదర్శి చిన్న శ్రీశైలం యాదవ్, శివ గౌడ్ వెంకటేష్ గౌడ్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు బిసి నాయకులు యాదగిరి యాదవ్ సాయిలు యాదవ్ సుధాకర్ యాదవ్ బీసీ నాయకులు అభిమానులు పెద్దలు పాల్గొని ధర్నా చౌక్ దద్దరిలే విధంగా ధర్నాను జయప్రదం చేయడం జరిగింది.

# రైతులకు యూరియా కొరత తీర్చాలి

**మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్**







**మోమిన్ పేట్ ఆగస్టు(25) ప్రజా జ్యోతి )** రైతులు ఎదుర్కొంటున్న యూరియా కొరతను తీర్చాలని మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మోమిన్ పేట్ మండల కేంద్రంలో పిఎసిఎస్ కార్యాలయం వద్ద యూరియా కోసం క్యూ లైన్‌లలో ఇబ్బంది పడుతున్న రైతులను అడిగి తెలుసుకున్నారు.మండల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి రాష్ట్రంలో నెలకొన్న యూరియా కొరతను తీర్చేలా ప్రభుత్వానికి మేలుకొలుపు అయ్యేలా చూడాలని కోరుతూ వినతి పత్రం అందజేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కెసిఆర్ పాలనలో ప్రతీ సీజన్ లో అధికారులతో సమీక్షలు చేస్తూ విత్తనాలు, ఎరువులు, కరెంట్ మరియు ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేశారన్నారు. రైతులు తమ పొలం పనులను సైతం పక్కనపెట్టి యూరియా కోసం రోడ్ ఎక్కుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.యూరియా లేక రైతులు ఇబ్బందులు పడుతుంటే, యూరియా కొరత లేదని అధికారులు తప్పుడు ప్రకటనలు చేస్తూ రైతులను గందరగోళానికి గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు యూరియా కోసం పడుతున్న కష్టాలను దృష్టిలో ఉంచుకొని ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే ఎరువుల కొరత తీర్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వెంకట్, మాజీ సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, అంజయ్య, శ్రీనివాస్ రెడ్డి, సత్తిరెడ్డి, టిఆర్ఎస్ నాయకులు బిచ్చన్న, మల్లేశం,మానేయ్య, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే

# అమలు చేయాలి


### స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటమి తప్పదు

### అందెల శ్రీరాములు యాదవ్



మహేశ్వరం, ఆగస్టు 25, (ప్రజా జ్యోతి) కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల బిజెపి అధ్యక్షులు టి యదీష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయాలని కోరుతూ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు, బిజెపి సీనియర్ నాయకులు ప్రేమ్ రాజ్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక బిజెపి నాయకులతో కలిసి వారు ఎంపీడీవో గారిని కలిసి గ్రామాలలో ఆగిపోయిన అభివృద్ధి పనులను పూర్తిచేయాలని అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు అయ్యేలా చూడాలని వినతి పత్రం అందజేశారు. అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ మోసపూరిత హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ పార్టీ కాలయాపన చేస్తుందన్నారు. గత పాలకుల మాదిరిగానే ఇప్పటి కాంగ్రెస్ పాలకులు తెలంగాణ ప్రజల విశ్వాసం కోల్పోయారని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేని యెడల రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమి స్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ కిసాన్ మోర్చా సభ్యులు పాపయ్య గౌడ్, చేవెళ్ల పార్లమెంట్ కో-కన్వీనర్ అనంతయ్య గౌడ్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు మాధవాచారి, మాజీ ఎంపీటీసీ సభ్యులు పోతర్ల సుదర్శన్ యాదవ్, బిజెపి సీనియర్ నాయకులు కుండే కుమార్, దేశ్యా నాయక్, నందీశ్వర్, మండల బీజేవైఎం మాజీ అధ్యక్షులు వనంపల్లి శ్రవణ్, శ్రీనివాస్ యాదవ్, మాజీ ప్రజా ప్రతినిధులు మోహన్ నాయక్, శంకర్, పరమేష్,

శ్రీనివాస్, పంతు నాయక్, కృష్ణా నాయక్, హనుమంతు, హరిలాల్, మంత్రి ముత్యం, నాగరాజ్, జంగయ్య వివిధ మోర్చాల నాయకులు పాల్గొన్నారు.





## హైదరాబాద్ ఓపెన్-25 ఫైనల్స్ లో కుల్దీప్ మహాజన్ ప్రతిభ

### ప్రో పురుషుల సింగిల్స్‌ను గెలుచుకున్న క్రీడాకారుడు కుల్దీప్ మహాజన్




హైదరాబాద్, ఆగస్ట్ 25 (ప్రజా జ్యోతి) : హైదరాబాద్ సూపర్ స్టార్స్‌తో పాటు వరల్డ్ పికిల్‌బాల్ లీగ్ ఆన్ టూర్ చొరవతో హైదరాబాద్ ఓపెన్-25 ముగిసినట్లు హైదరాబాద్ సూపర్‌స్టార్స్(కేఎల్‌ఓ స్పోర్ట్స్) సహ యజమాని శ్రీనాథ్ చిట్టూరి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హైదరాబాద్ ఓపెన్-25 చివరి రోజు 8 విభాగాల జరిగిన ఫైనల్స్ లో కుల్దీప్ మహాజన్, అనుజా మహేశ్వరి, వంశిక్ కపాడియా, వృషాలి ఠాకరే ప్రొఫెషనల్ విభాగాల్లో సత్తా చాటారని తెలిపారు. మొత్తం 3 రోజుల్లో 250 మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్న హైదరాబాద్ ఓపెన్-25లో మొత్తం 15 లక్షల బహుమతి లభించిందని అన్నారు. కెఎల్‌ఓ స్పోర్ట్స్, రకుల్ ప్రీత్ సింగ్, జాకీ భగ్నాని మద్దతుతో, హైదరాబాద్ సూపర్‌స్టార్స్ రెండవ సీజన్‌లో ఉన్న వరల్డ్ పికిల్‌బాల్ లీగ్ ఫ్రాంచైజీలలో ఒకటని అన్నారు.

## గుడిసెలు వేసుకుని నివసిస్తున్న పేద ప్రజలకు నివసించే చోటే పట్టాలు మంజూరు చేయాలి

### తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేసిన గంధం సుమన్



కూకట్ పల్లి, ఆగస్ట్ 25 (ప్రజా జ్యోతి) : కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న పేద ప్రజలకు నివసించే చోటే పట్టాలు మంజూరు చేయాలని తెలంగాణ దళిత రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపకులు అధ్యక్షులు గంధం సుమన్ మాదిగ తాసిల్దార్ స్వామికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజవర్గం ప్రాంతంలో గౌటాన్ బంజారా భూములు నిరుపేదలు గుడిసెలు వేసుకొని నివసిస్తున్న పేద ప్రజల కుటుంబాలకు పట్టా సర్టిఫికెట్లు మంజూరు చేసి జీవనో ఉపాధి కొరకు వలస వచ్చిన పేద కుటుంబాలకు జీవన ఉపాధి లేక అద్దె ఇంట్లో రెంట్లు చెల్లించలేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఎక్కడైతే నివాసము ఉంటున్నారో అక్కడ నిరుపేదలకు పట్టా సర్టిఫికెట్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి, అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ గ్రేటర్ అధ్యక్షులు బండి అజయ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సేవాభావాన్ని పెంపొందించుకోవాలి

### చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాంచనలత







చేవెళ్ల ఆగస్టు 25 (ప్రజా జ్యోతి): విద్యార్థులు చదువుతోపాటు సేవా భావాన్ని పెంపొందించుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంచనలత అన్నారు. సోమవారం శ్రీ సత్యసాయి సేవా సంస్థ, ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు సేవాభావంతో ఉన్న విద్యార్థులను ప్రోత్సహించడానికి ప్రత్యేక కార్యక్రమాన్ని కళాశాలలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి సేవ సంస్థ సభ్యులు గోపాల చారి మాట్లాడుతూ.. విద్యార్థి జీవితంలో సేవాభావం మరియు మానవ విలువల ప్రాముఖ్యతను వివరించారు. విద్య కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా కరుణ మానవ విలువలు బాధ్యత భావాన్ని పెంపొందించాలన్నారు. విద్యార్థుల్లో ఈ విలువలను పెంపొందించడంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాంచనలత మాటా డుతూ.. విద్యార్థులు సేవా భావాన్ని పెంపొంది ంచుకోవాలని అన్నారు. నమ్మకం సేవ మరియు విద్య మన దైనందిక జీవితంలో ఎంతో ముఖ్యమని అన్నారు. విద్యార్థులు తమపై నమ్మకం ఉంచి అంకితభావంతో విద్యలో ప్రతిభ కనబరచడంతో పాటు సేవను కూడా జీవిత భాగంగా చేసుకోవాలని సూచించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తూ ప్రతి ఒక్కరూ వారిని ఆదర్శంగా తీసుకోవాలని ప్రోత్సహించారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రమేష్ బాబు మాట్లాడుతూ.. విద్యార్థులకు సమాజానికి సేవ చేసే అవకాశాలను ఎన్ఎస్ఎస్ కల్పిస్తుందని అలాగే నాయకత్వ లక్షణాలను బాధ్యత భావాన్ని పెంపొందిస్తుందని ఆయన తెలిపారు. విద్యలో ప్రతిభ సేవాభావం కనబరిచిన విద్యార్థులు సౌజన్య, విద్యలో ప్రతిభ, అర్చన సేవాభావం సామాజిక బాధ్యత, శ్రావణి నిరంతర విద్యా ప్రగతి, పావని ఎన్ఎస్ఎస్ కార్యకర్తలపాలు స్వచ్ఛంద సేవ చేసిన విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు శ్రీ సత్యసాయి సేవా సమితి సభ్యులు ఎన్ఎస్ఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్. కృష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీల సత్యాగ్రహ దీక్షలో పాల్గొన్న రాష్ట్ర బీసీ నాయకులు



**కూకట్ పల్లి, ఆగస్టు 25 (ప్రజా జ్యోతి) :** స్థానిక సంస్థల ఎన్నికలలో 42 % బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య హైదరాబాద్ ఇందిరా పార్క్ నందు నిర్వహించిన సత్యాగ్రహ దీక్షలో పాల్గొని సంఘీభావం మద్దతు తెలియజేసిన తెలంగాణ బీసీ విద్యుత్ ఉద్యోగ సంస్థ అధ్యక్షులు కొడపాక కుమారస్వామి, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి ముత్యం వెంకన్న గౌడ్, కార్యనిర్వక అధ్యక్షులు జీ. బ్రహ్మేంద్ర రావు, తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ, పృథ్వీ గౌడ్, రామ్ మూర్తి గౌడ్, నంద గోపాల్, రాష్ట్ర నలుమూలల నుంచి బీసీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని మద్దతు తెలిపినారు.

## 2వ సౌత్ జోన్ టైటిల్ విజేతలుగా మహిపాల్ సింగ్, సుమతి నల్లబంటూ




**సోమాజిగూడ,ఆగస్టు25(ప్రజాజ్యోతి) :** 2వ సౌత్ జోన్ టెన్‌పిన్ బౌలింగ్ టోర్నమెంట్‌లో మహిపాల్ సింగ్ (తమిళనాడు), సుమతి నల్లబంటూ (ఆంధ్రప్రదేశ్) అద్భుత ప్రదర్శనతో టైటిళ్లను గెలుచుకున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ టోర్నమెంట్‌ను టెన్పిన్ బౌలింగ్ అసోసియేషన్ (తెలంగాణ) ఆధ్వర్యంలో గేమ్ ఎక్స్‌ట్రీమ్ బౌలింగ్ సెంటర్, వారు అధ్యక్షతన హైదరాబాద్ వేదికగా జరగదన్నారు. పురుషుల విభాగం ఫైనల్స్‌లో టాప్ సీడ్ మహిపాల్ సింగ్ 2 గేమ్‌ల సమిష్టి పిన్‌ఫాల్ ఆధారంగా 52 పిన్ల తేడాతో (405:353) ఓడించి టైటిల్ గెలుచుకున్నాడు. మహిళల విభాగం ఫైనల్స్‌లో నేషనల్ ఛాంపియన్ సుమతి నల్లబంటూ (ఆంధ్రప్రదేశ్) కేవలం 3 పిన్ల తేడాతో విజయం సాధించారని అన్నారు. ఆమె 298 పిన్స్‌తో, హితాషా సిసోడియా (కర్ణాటక) (295), సబీనా అథికా (తమిళనాడు) (280) పై గెలిచి టైటిల్ కైవసం చేసుకున్నారు. వారం పాటు జరిగిన టోర్నమెంట్‌లో 5 రాష్ట్రాల నుంచి (ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు, తెలంగాణ) 94మంది బౌలర్లు (82 మంది పురుషులు, 12 మంది మహిళలు) పాల్గొన్నారని అన్నారు. ప్రత్యేక అతిథి బయోఫోర్ ఇండియా ఫార్మాస్యూటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ డాక్టర్ జగదీష్ బాబు రంగిశెట్టి విజేతలకు బహుమతులు అందజేశారు.

## చవితి పండగ ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు కృషి చేయాలి

**నార్త్ జోన్ డిసిపి సాధన రష్మి పెరుమాళ్.**




**సికింద్రాబాద్ ఆగస్టు 25 (ప్రజా జ్యోతి)**గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు అన్నివిధాల కృషి చేయాలని నార్త్ జోన్ డిసిపి సాధన రష్మి పెరుమాళ్ కోరారు.సోమవారం డిసిపి కార్యాలయంలో నార్త్ జోన్ పరిధిలోని ఆయా మండపాల నిర్వాహకులు, సుమారు 70మంది శాంతి కమిటీ సభ్యులు,పోలీసు అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతు పర్యావరణ అనుకూల మట్టి విగ్రహాల ఏర్పాటును ప్రోత్సహిస్తు అన్ని గణేష్ మండపాల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌ను నిర్వాహకులు,స్వచ్ఛంద సేవకుల వివరాలతో సహా,ఐడి కార్డుల ధృవీకరణతో నిర్ధారించేందుకు సహకరించాలని సూచించారు. అగ్నిప్రమాద,విద్యుత్ భద్రతా చర్యలను సమన్వయం చేయడం,మండపాల వద్ద మండే,పేలుడు పదార్థాల వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని సూచించారు.విగ్రహాల ప్రతిష్ఠాపన,నిమజ్జనం సమయాల్లో రోడ్లు,బహిరంగ ప్రదేశాలకు ఆటంకం కలిగించకుండా సహకరించాలని,సమన్వయం కోసం అన్ని శాఖల అధికారులతో పోలీస్ స్టేషన్,డివిజన్ స్థాయిలో ప్రతిరోజు ఎక్కడో ఒకచోట ఉమ్మడి సమావేశాలు నిర్వహించాలని సూచించారు.మండపాల ఎత్తు పరిమితులు,ట్రాఫిక్ మళ్లింపులు,బేబీ పాండ్ నిమజ్జనం లాంటి సురక్షితమైన నిమజ్జన పద్ధతులపై అవగాహన కల్పించాలని తెలిపారు.24గంటలు స్వచ్ఛంద సేవకులను అందుబాటులో ఉంచుకోవాలని, ముఖ్యంగా సిసి కెమెరాల ఏర్పాటు,అగ్నిప్రమాద నిరోధక యంత్రాలు,మండపాల చుట్టుపక్కల పరిశుభ్రతను పాటించాలని,అనుమతించిన పరిమితులతో సౌండ్ సిస్టమ్‌లను వాడుతు,సాంస్కృతిక కార్యక్రమాలను సకాలంలో ముగించేయాలని సూచించారు.ఊరేగింపుల సమయంలో దుండగుల ప్రవేశాలు,అల్లర్లు,బాణసంచా వాడకాన్ని నిరోధించాలని,విగ్రహాల నిమజ్జనానికి ట్రాఫిక్ నిర్వహణ,వాహనాల ఏర్పాటుకు మద్దతు ఇవ్వాలని తెలిపారు. గణేష్ పండుగను సురక్షితంగా, భద్రంగా,సామరస్యపూర్వకంగా జరుపుకుంటామని అధికారులు,శాంతి కమిటీ సభ్యులు ప్రతిజ్ఞ చేసారు.

ఈ సమావేశంలో బేగంపేట, మహంకాళి, కారానా ఎసిపి లు గోపాలకృష్ణమూర్తి, సుబ్బయ్య, రమేష్ పలువురు ఎస్ హెచ్ ఓలు,శాంతికమిటీ సభ్యులు మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**మహిళలకు ఇచ్చిన హామీ 2500 రూపాయలు వెంటనే అమలు చేయాలి**

**బషీరాబాద్ తాశీల్దార్ కి వినతి పత్రం అందించిన**

**బిజెపి మండల అధ్యక్షుడు సీనియర్ నేతలు**



**బషీరాబాద్ ఆగస్టు 25 ప్రజా జ్యోతి** ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, మహిళలకు ఇచ్చిన హామీ 2500 వెంటనే అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు బషీరాబాద్ మండల బిజెపి అధ్యక్షుడు జగన్ ముదిరాజ్ అధ్యక్షతన బషీరాబాద్ మండల కేంద్రంలో బైక్ ర్యాలీగా ఎమ్మార్వో కార్యాలయం చేరుకొని బిజెపి మండల అధ్యక్షుడు జగన్ ముదిరాజ్ బిజెపి పార్టీసీనియర్ నాయకుడు మనోహర్ రావు (అడ్వకేట్) బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు, జిల్లా కార్యవర్గ సభ్యులు గిర్జాపురం రాఘవేందర్, మండల సీనియర్ నాయకులు రాజ్ కుమార్ కులకర్ణి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు ప్రశాంత్ కౌరి, మండల కార్యదర్శి మక్కలి రాజు, మండల ఉపాధ్యక్షులు జైపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో మండల తాసిల్దార్ షాహిద బేగం కు స్థానిక సమస్యలు పరిష్కరించాలని మెమొరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంలో జగన్ ముదిరాజ్, బిజెపి సీనియర్ నేత మనోహర్ రావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. రైతులు నిరుద్యోగులు మహిళలు వృద్ధులు,దివ్యాంగులకు కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని పేర్కొన్నారు. మహిళలకు ఇచ్చిన హామీ 2500 వెంటనే అమలు చేయాలి. వృద్ధులకు వికలాంగులకు పింఛన్ పెంచుతామన్నారు పెంచలేకపోయారు. ఆడపిల్ల పెళ్లిలకు తులం బంగారం ఇచ్చిన హామీ మర్చిపోయారని, మండల ంలో రోడ్లన్నీ అస్తవ్యస్తంగా మారినాయని, అకాల వర్షం వల్ల నష్టపోయిన రైతులకు ఆదుకునే వారు లేకపోయారు. వారికి నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. గ్రామాలలో మురుగు కాలువలు, దోమల బెడద, వీధిలైట్లు లేక అవస్థలు పడుతున్నారు, గ్రామాలలో కుక్కలతో చాలా ఇబ్బంది ఏర్పడుతుంది, ప్రతి గ్రామంలో అభివృద్ధి కుంటుపడ పోయిందని అన్నారు. రైతులకు కేంద్ర ప్రభుత్వం యూరియా పంపిణీ చేస్తే రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం బ్లాక్ మార్కెట్లో అమ్ముకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మద్యం తాగి ఆటోలు నడపొద్దు

**చేవెళ్ల సిఐ భూపాల్ శ్రీధర్**

**చేవెళ్ల సిఐ భూపాల్ శ్రీధర్ ను కలిసి సన్మానించిన ట్రాన్స్పోర్ట్ యూనియన్ నాయకులు**



**చేవెళ్ల ఆగస్టు 25(ప్రజా జ్యోతి):** ఆటో డ్రైవర్లు మద్యం తాగి వాహనాలు నడపొద్దని చేవెళ్ల సిఐ భూపాల్ శ్రీధర్ సూచించారు. సోమవారం ట్రాన్స్పోర్ట్ యూనియన్ సిఐటియు నాయకులు స్థానిక సీఐ భూపాల్ శ్రీధర్ ను సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ ఆటో యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ... ఆటో డ్రైవర్లు మద్యం సేవించకుండా ఆటోలు నడిపి ప్రజలను వారి గమ్యస్థానాలకు క్షేమంగా చేరవేయాలి అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఆటోలలో గుర్తుతెలియని వ్యక్తులు అనుమానాస్పద వ్యక్తులు ఎవరైనా ఎక్కిన పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని ఆటో కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఆటో యూనియన్ సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు రమేష్, నవాజ్, కోశాధికారి శ్రీశైలం ఉపాధ్యక్షులు మహేందర్, వెంకట్, రాములు, ఆసిఫ్, హుస్సేన్, రాములు, అంజయ్య వెంకటేష్, కిష్టయ్య, రత్నయ్య మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో మహిళలందరికీ

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపీట

**ఫతేనగర్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ క్రాంతి ముదిరాజ్**



కూకట్ పల్లి, ఆగస్ట్ 25 (ప్రజా జ్యోతి) : కూకట్ పల్లి నియోజకవర్గంలో నిరుపేదలకు తెలంగాణ ముఖ్యమంత్రి నేతృత్వంలో కూకట్ పల్లి ఇంచార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలో రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుస్థిర పాలన అందిస్తోందని

ఫతేనగర్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ క్రాంతి ముదిరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వ నిరుపేద పేదింటి మహిళలకు ఉచిత కరెంటు 200 యూనిట్లు, 500 కే గ్యాస్, నిరుపేద మహిళలు నలుమూలలకు ఎక్కడికెళ్లినా ఉచిత బస్సు సౌకర్యం, తెలంగాణ రాష్ట్రంలో ఇప్పుడు కొత్తగా బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు పరిపాలించినప్పటికీ ఒక్క రేషన్ కార్డు కూడా అమలు చేయని సర్కారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే నిరుపేదల ప్రతి ఒక్కరికి కూడా రేషన్ కార్డు పంపిణీ కొనసాగుతుందని, పెళ్లి అయినా 10 నుంచి 12 సంవత్సరాలైనా వాళ్లందరికీ కూడా ఇంతవరకు ఒక రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వమే నిరుపేదల కుటుంబాలకు ఇచ్చే ఆస్తారం కొనసాగించామని, కూకట్ పల్లి నియోజకవర్గంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పది సంవత్సరాలుగా చెరువులు కబ్జాలకు గురవ్వడంతో కేసీఆర్ ప్రభుత్వం అస్తవ్యస్తంగా మారిందన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన అనిశ్చిత ప్రజలు తిరస్కరించడం వల్ల తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం చేపట్టిన మొట్టమొదటగా హైడ్రా తో కబ్జాలు తొలగించి చెరువుల శృంగీకరణ మొదలుపెట్టారని తెలిపారు. ముఖ్యంగా ఈ మధ్య కాలంలో నల్ల చెరువులో బోటింగ్ ఏర్పాటు చేసి ప్రజలందరికి ప్రజా ప్రయోజనాత్మకంగా జరిగిందని తెలిపారు. నేటి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రెండు నుంచి రెండున్నర సంవత్సరాలు గడుస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకు పోతుంద న్నారు. అదేవిధంగా ప్రతి వారికి కూడా సంక్షేమ పథకాలు అందిస్తూ, రాష్ట్రంలో నిరుద్యోగులకు 60 వేల ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని, గత పాలకనేతలను సూటిగా ప్రశ్నిస్తున్నా ..రేవంత్ రెడ్డి పాలనలో జరుగుతున్న అభివృద్ధి కూకట్ పల్లి శాసనసభ్యుడి కళ్ళకు కనిపించడం లేదా? అవి అవాస్తవాలు కాదా అని ప్రజలు కూడా ఆలోచించాలని సూచించారు.

## కార్పొరేటర్లతో హయత్ నగర్ సర్కిల్ 3 డిసి సమావేశం




అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 25 (ప్రజా జ్యోతి) గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వివిధ శాఖల అధికారులతో కలిసి హయత్ నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వంశీ క్రిష్ణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అధికారులు తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని. ముఖ్యంగా గణేష్ మండపాల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని,గణేష్ నిమజ్జనం సందర్భంగా శోభా యాత్రలు వెళ్ళు మార్గంలో రోడ్లపై ఎక్కడ కూడా గుంతలు లేకుండా చూడాలన్నారు. అదే విధంగా హయత్ నగర్ డివిజన్లోని పలుచోట్లో కరెంటు తీగలు మరి కిందకి ఉండడంతో భారీ విగ్రహాలకు తగిలే ప్రమాదం ఉందని,కావున విద్యుత్ శాఖ వారు తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, రోడ్డుకు ఆనుకొని ఉన్నటువంటి చెట్ల కొమ్మలను కూడా తొలగించాలని వారు తెలిపారు. హయత్ నగర్ డివిజన్లో ఉన్నటువంటి కుమ్మరి కుంట మరియు బాతుల చెరువు వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాటు చేయాలని, చెరువుల వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని వారు సూచించారు. జాతీయ రోడ్డు విస్తరణ పనులు జరుగుతుండడంతో రోడ్డుకు అనుకొని ఉన్నటువంటి కాలనీల మండపాల వద్ద నిత్యం ట్రాఫిక్ సిబ్బంది అందుబాటులో ఉండాలని వారు పోలీస్ వారికి విజ్ఞప్తి చేశారు,నాగోల్ కార్పొరేటర్ చింతల అరుణా సురేందర్ యాదవ్ గారు మరియు ట్రాఫిక్ పోలీస్, శానిటేషన్, జిహెచ్ఎంసి,

విద్యుత్ శాఖ, ఆర్టికల్చర్,ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాలాపూర్ గణేష్ ఉత్సవాలకు సిఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానించిన బాలాపూర్ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కళ్ళెం నిరంజన్ రెడ్డి

**మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి**





మహేశ్వరం, ఆగస్టు 25,(ప్రజా జ్యోతి) బాలాపూర్ గణేష్ ఉత్సవాలకు సిఎం రేవంత్ రెడ్డిని బాలాపూర్ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కళ్ళెం నిరంజన్ రెడ్డి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి ఆహ్వానించారు. జూబ్లీహిల్స్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి బాలాపూర్ గణనాథుని దర్శనానికి విచ్చేయవల సిందిగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి,బాలాపూర్ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కళ్ళెం నిరంజన్ రెడ్డి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట్ మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహ రెడ్డి, ఏఐసీసీ సంచార్ విచార్ బాగ్ కన్వీనర్ బోయపల్లి రాఘవేందర్, హైదరాబాద్ ఏఎంసీ డైరెక్టర్ పన్నాల రాజేందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చిగిరింత దయ సాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే సంక్షేమ అభివృద్ధి సాధ్యం

**పులిమామిడి గ్రామంలో సిసి రోడ్డు పనులు ప్రారంభించిన**

**మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్**

**మాజీ జడ్పీటీసీ బొక్క జంగా రెడ్డి**

**బుక్క పాండు రంగా రెడ్డి**



మహేశ్వరం, ఆగస్టు 15,(ప్రజా జ్యోతి) కాంగ్రెస్ పార్టీతోనే సంక్షేమ అభివృద్ధి సాధ్యం అని మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్, మాజీ జడ్పీటీసీ బొక్క జంగా రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రం పులిమామిడి గ్రామ పంచాయతిలో మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే కిచ్చన లక్ష్మారెడ్డి సహకారంతో ఎస్ డి ఎఫ్ నిధులతో సీసీ రోడ్ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్, మాజీ జడ్పీటీసీ బొక్క జంగా రెడ్డి, బుక్క పాండు రంగా రెడ్డి,మునగాల రమేష్, బానూరి నరేందర్ రెడ్డి, గంగవరం మల్లయ్య,పాపగాళ్ల రవీందర్, బుక్క మహేందర్ రెడ్డి, జల పండు పాండు రంగా చారీ, అనేగోని పండు పాపగాళ్ల యాదయ్య, విలేజ్ సెక్రటరీ పసుగంటి రాజు గౌడ్, మహేష్ పాపగాళ్ల తదితరులు పాల్గొన్నారు.

## తెరాపంత్ ఆధ్వర్యంలో ఉపవాస దీక్షలు.



సికింద్రాబాద్ ఆగస్టు 25 (ప్రజా జ్యోతి) జైన్ స్వేతాంబర్ తేరాపంత్ సభ సికింద్రాబాద్ ఆధ్వర్యంలో బోయిన్ పల్లి రాజరాజేశ్వరీ గార్డెన్స్ లో 8రోజుల ఉపవాస దీక్ష,శాంతిసందేశ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్,కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ లు ముఖ్య అతిథులుగా హాజరై జైన్ సాధ్వీల ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సాధ్వీ డాక్టర్ గవేష్ణ శ్రీజీ,మేరు ప్రభజీ,మయాంక్ ప్రభ,దక్షి ప్రభ,హ్యూమన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రకాష్ బంటీయా,సంకి రవీందర్ లు పాల్గొన్నారు. అధ్యక్షులు సుశీల్ సంచేటి,హేమంత్ సంచేటి, ముకేశ్ చౌరసియా,బాబూలాల్ బేధ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెరాపంత్ సభ ప్రతినిధులు ప్రభుత్వ ధరకు తమకు కొంత స్థలం కేటాయిస్తే తెరాపంత్ భవనం నిర్మిస్తామని ఎమ్మెల్యే ను కోరారు.

# మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి




**మహేశ్వరం, ఆగస్టు 25,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం మండల కేంద్రంలో భారత్ పెట్రోల్ పంప్ పక్కన మ్యాక్స్ వెల్ లైఫ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి అమ్మ వైద్యులతో మాట్లాడుతూ ప్రేమతో నాణ్యమైన వైద్యం అందిం చాలని చెప్తూ హాస్పిటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైల మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే యాదయ్య

## మైసిగండిలో మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే





**చేవెళ్ల ఆగస్టు 25 (ప్రజా జ్యోతి):** శ్రీశైలం మహా క్షేత్రం భ్రమరాంబ సమేత శ్రీ మల్లికార్జున స్వామిని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య సోమవారం దర్శించుకున్నారు. ఎమ్మెల్యే యాదయ్యకు ఆలయ ప్రధాన గోపురం వద్ద అధికారులకు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. చేవెళ్ల నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని శ్రీశైల మల్లికార్జున స్వామిని ప్రార్థించానని తెలిపారు. అనంతరం మైసి గండి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, నవాబ్ పెట్ పి ఎస్ సి ఎస్ చైర్మన్ పోలీస్ రామ్ రెడ్డి, అత్తెలి రవీందర్ రెడ్డి, కందాడ నాగిరెడ్డి, గోపులారం మాజీ సర్పంచ్ పొడుగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులపై కాంగ్రెస్ పార్టీ నాయకుల

# పెత్తనం ఏమిటి...?

**న్యాయం చేస్తారా పోరాటం చేయమంటారా...?**

**నిజమైన లబ్దిదారులను గుర్తిచడం కార్యదర్శిల తప్పు...?**

**బదిలీ చేసినా పంచాయతి కార్యదర్శులను తిరిగి అదే పంచాయతీలలో భాద్యతలు ఇవ్వాలి...?**

**తప్పు చేయని కార్యదర్శులను బదిలీ చేత బలి చేయటం సమంజసం కాదు...?**

**ప్రజా పాలనలో ప్రజలకు అధికారులకు ఇబ్బందులు...?**

**కాంగ్రెస్ పార్టి వాళ్లకే ఇందిరమ్మ ఇండ్లు.**

**డిపిఓ,కలెక్టర్ కార్యాలయాలు ముట్టడిస్తాం.**

**పంచాయతి కార్యదర్శిని బెదిరించడం ఏమిటి...?**

**వికారాబాద్ దిశా కమిటీ మెంబర్ నియోజకవర్గం అసెంబ్లీ కోఆర్డినేటర్ వద్ద నందు,**



**ధారూర్ ఆగస్ట్ 25(ప్రజా జ్యోతి)** ప్రజా పాలనలో అనేక విధాలుగా ప్రజలు ఇబ్బందులు పడుతుంటే అధికారుల పరిస్థితి కూడా అలాగే ఉందని వికారాబాద్ దిశా కమిటి మెంబర్ వికారాబాద్ నియోజకవర్గం కోఆర్డినేటర్ వద్ల నందు అన్నారు.గ్రామాలలో ప్రజా సమస్యలు గాలికి వదిలేసి పని చేసే అధికారులపై బెదిరింపులకు పాల్పడడం సరికాదని మండిపడ్డారు. సోమవారం మండల అభివృద్ధి అధికారిని కలసి మాట్లాడారు...ఈ సందర్భంగా వికారాబాద్ దిశా కమిటి మెంబర్ వికారాబాద్ నియోజకవర్గం కోఅర్డినేటర్ వద్ల నందు మాట్లాడుతూ...ఓ వైపు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తూ మరో వైపు అధికారుల పై బెదిరించడం సమంజసం కాదని గ్రామా పంచాయతిలకు 20 నెలలుగా నిధులు ఇవ్వకుంటే బయట అప్పులు తెచ్చి గ్రామాలలో పనులు చేస్తున్న అది తెలిసి వాళ్ళ హామీలను మరిచిపోయి అధికారులపై గ్రామాలకు చెందినా అధికారులే కాకుండా మండల స్థాయి అధికారులపై కూడా అసభ్యకరంగా మాట్లాడం మంచిది కాదని గ్రామాలలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించకుండ కేవలం కాంగ్రెస్ పార్టికి సంబందించిన వారికీ మాత్రమే ఇవ్వాలని అన్నాడం విడ్యూరంగా ఉందని అన్నారు.బదిలీ చేసినా పంచాయతి కార్యదర్శులను తిరిగి అదే గ్రామా పంచాయతిలలో బాధ్యతలు ఇవ్వాలని తప్పు చేయని పంచాయతి కార్యదర్శులను బదిలీ చేయడం దారుణం అని అన్నారు.మండల అధికారులు జిల్లా అధికారులు స్పందించి కార్యద ర్శులకు న్యాయం చేయాలనీ లేని యెడల జిల్లా పంచాయతి కార్యాలయాని జిల్లా కలెక్టర్ కార్యాలయాని ముట్టడిస్తామని హెచ్చరించారు. అధికారులతో పనులు చేపించు కోవడం మరిచి పోయి అధికారులను బెదిరించడం మంచి విధానం కాదని అన్నారు.అసలే మండలంలో అందరు నిరుపేదలే ఉన్నారని ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు అధికారులు నిరుపేదలను గుర్తించి అందిస్తారు కానీ ప్రస్తుతం అలాంటి పరిస్థితులు లేకుండా పోయిందని మండిపడ్డారు .బదిలీ చేసినా గట్టె పల్లి.దోర్నాల్.ఓస్పల్లి అంపల్లి.కేరేల్లి పంచాయతి కార్యదర్శులను తిరిగి తీసుకోవాలని అలాగే ఇందిరమ్మ ఇండ్ల విషయంలో అధికారులు నిరుపేదలను ఎంపిక చేసి అందరికి ఇండ్లు కేటాయించలని అయన డిమాండ్ చేశారు.ఎవ్వరికి అన్యాయం చేయకుండా అందరికి సమన్యాయం చేయాలనీ అన్నారు.జనవరి 30 వ తేదిన పోన్ లో జరిగిన సంభాషణ అటు ఇటు తిరిగి మా మండలంలో పంచాయతి కార్యదర్శులపై కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎలా బెదిరిస్తున్నారో చూడండి అని ఈనెల 20 నాడు పంచాయతి స్టేట్ వాట్సప్ గ్రూప్ లోకి ఓ పంచాయతీ కార్యదర్శి పంపించినట్లు సమచారం అది కాస్త సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అదిచూసి తట్టుకోలేని కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు పాలకుల దృష్టికి తీసుకుపోయి పంచాయతీ కార్యదర్శులను బదిలీ చేయిస్తారా లేక పార్టీకి రాజీనామా చెయ్యాలా అని పట్టు పట్టడంతో పాలకులు అధికారులపై ఒత్తిడి తెచ్చి అధికారులతో బదిలీలు చేపించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.దీంతో 08.08.2025 నాడు పంచాయతి కార్యదర్శులకు వికారాబాద్ జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం నుండి బదిలీ చేసినట్లు సంబంధిత కార్యదర్శులకు ఆర్డర్లు వచ్చినట్లు తెలుస్తుంది.దీంతో మండలంలో పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతుంది.

ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మొయినాబాద్‌లో వ్యవసాయ మార్కెట్‌ను నెలకొల్పేందుకు కృషి చేయాలి

## సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొక్క బాలకృష్ణరెడ్డి, వైస్ చైర్మన్ జంగయ్య

**మొయినాబాద్: ఆగస్టు 25 (ప్రజా జ్యోతి)**

నగర శివారు మొయినాబాద్ లోవ్యవసాయ మార్కెట్‌ను ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొక్క బాల కృష్ణరెడ్డి, వైస్ చైర్మన్ జంగయ్య, అభిప్రాయ పడ్డారు. అదే విధంగా మొయినాబాద్ లో మేకల మండీ ఏర్పాటు కోసం కూడా ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ప్రభుత్వానికి నివేదికను అందజేయడం జరుగుతుందని చెప్పారు. సోమవారం వారు మొయినాబాద్ తహాసీల్దార్ కార్యాలయం సమీపంలో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని వారు పరిశీలించారు. నగర శివారు ప్రాంతం కావడంతో ఇక్కడ మొయినాబాద్ వ్యవసాయ మార్కెట్ ను ఏర్పాటు చేయడం ద్వారా స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలతో పాటు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు పేర్కొన్నారు. సోమవారం మొయినాబాద్ తహసీల్దార్ కార్యాలయం సమీపంలోని ప్రభుత్వ స్థలాన్ని వారు మిగతా డైరెక్టర్లతో కలిసి పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయానికి



అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. షాబాద్, చేవెళ్ల మండలాల్లో వ్యవసాయ మార్కెట్లు ఉన్నాయని... కానీ మొయినాబాద్ లో మాత్రం లేదని పేర్కొన్నారు.

ఈ విషయంలో ప్రభుత్వం కూడా చొరవ చూపి ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని కోరారు. నగర శివారు ప్రాంతం కావడంతో ఇక్కడ ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు మరింత సౌలభ్యంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు కొత్త జైపాల్ రెడ్డి, పాటి శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ, శ్రీరాంరెడ్డి, కావాలి రమేష్ సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలి


**శామీర్ పేట్, ఆగస్టు 25,(ప్రజాజ్యోతి)** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను మహిళా సంఘాల సభ్యులు వినియోగించుకోవాలని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్పోరేట్ జనరల్ మేనేజర్ ఎడి శ్రీనివాస్ అన్నారు. సోమవారం అలియాబాద్ మున్సిపాలిటీలోని ఎన్ పీఆర్ గార్డెన్లో మూడు నెలల ఆర్థిక సమగ్రత సాంద్రకారణ ప్రచారంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమాన్ని ఆలియాబాద్ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ కార్యాలయం హైద్రాబాద్ ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్పోరేట్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతిలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై బ్యాంక్ సిబ్బందితో అవగాహన కల్పిస్తామని చెప్పారు. ఈ సమావేశానికి వచ్చిన మహిళలు ఇక్కడ జరిగిన విషయాలను మరికొంత మందికి చేరవేయాలని సూచించారు. ప్రతి కుటుంబంలో ప్రతి ఒక్కరికి బ్యాంక్ ఖాతా ఉండాలని గత పదిహేను సంవత్సరాల నుంచి భారత ప్రభుత్వం జనధన్ ఖాతలను ప్రారంభించిందన్నారు. ప్రస్తుతం ప్రతి ఒక్కరు యుపిఐ నుంచి డబ్బులను ట్రాన్ఫర్ చేస్తున్నారని చెప్పారు. బ్యాంక్లో ప్రతి ఒక్కరు తమ బ్యాంక్ ఖాతాలకు సంబందించి




కేవైసిని తప్పకుండా చేయించుకోవాలని చెప్పారు. ఖాతాదారుడు తమ బ్యాంక్ అకౌంట్లో రూ. 236 లను ఉంచుకోవాలని ఈ డబ్బులు బీమాకు దోహదపడుతాయని సూచించారు. ఎల్ డీ ఎం శివప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన అటల్ పెన్షన్ యోజన వంటి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. అనంతరం మహిళా సంఘాల సభ్యులకు రూ.5. 36లక్షల చెక్కులను పంపిణీ చేశారు.

**సైబర్ నేరాల పట్ల అవగాహన ఉండాలి**

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైబరాబాద్ సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ రామిరెడ్డి పేర్కొన్నారు. ప్రజలకు సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడారు. సైబర్ నేరాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయన్నారు. అ నుమానితులు కాల్ చేస్తే బ్యాంక్ వివరాలు, తదితర వాటిని తెలియజేయవద్దని అన్నారు. ఫోన్ లలో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీయం, ఫోన్ పే, గూగుల్ పే, ఈ కేవైసీ అప్డేట్ వివరాలు అడిగితే చెప్పకూడదని సూచించారు . సైబర్ నేరాలకు గురైనపుడు 1930 టోల్ ఫ్రీ నెంబరుకు వెంటనే డయల్ చేసి ఫిర్యాదు చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో హైదాబాద్ జోనల్ హెడ్ ధారాసింగ్ నాయక్, రీజనల్ హెడ్ దిలీప్ కుమార్ భరన్వాల్,ఆర్ ఐ విడియం రెహ్మాన్, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్,బ్రాంచ్ మేనేజర్ మాధురి, రీజినల్ మార్కెటింగ్ చీఫ్ మేనేజర్ ఉమాజానకి, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గణపతి ప్రతిమలను ఉచితంగా అందజేసిన రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి



**కూకట్ పల్లి, ఆగస్ట్ 25 (ప్రజా జ్యోతి) :** శేర్లింగంపల్లి ఎమ్మెల్యే, పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి కి మట్టి వినాయక విగ్రహాలు కాలనీలో ఉచితంగా అందజేయడానికి గణపతి ప్రతిమలను రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షు లు జనంపల్లి పురేందర్ రెడ్డి కి సూచించారు. సోమవారం వెల్ఫేర్ కమిటీ సభ్యులు, అధ్యక్షులు, కార్యదర్శి, కమిటీ సభ్యులు, యూత్ కమిటీ సభ్యులు, కాలనీవాసులకు వినాయక విగ్రహాలు అందజేశారు. అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ కాలనీలో ఏ కార్యక్రమానికైనా ముందుండి విజయవంతంగా కమిటీ సభ్యులు కాలనీవాసుల సహకారంతో నిర్వహిస్తున్నామని, కమిటీ సభ్యులు కాలనీవాసులు నాకు బలం వారే బలగం అని అన్నారు. మీ అందరి ఆశీస్సులతో ఏ కార్యక్రమమైనా విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్నానని, చెట్ల కొమ్మలు, విద్యుత్తు వైర్లు, కేబుల్ వైర్ కాలనీలో గణపతి నిమర్జనానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా తీసివేసేమని అన్నారు.ఇందుకు సహకరిస్తున్న వివిధ ప్రభుత్వ అధికారులకు, పత్రిక సోదరులకు, కాలనీవాసులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపార్పు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాంచంద్రావు, కమిటీ సభ్యులు జి ప్రసాద్, ఎస్ శ్రీధర్ రావు, సూర్యనారాయణ, సుధాకర్, తాండవ కృష్ణ, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా సకాలంలో అందించాలి

**సిపిఐ రాష్ట్ర నాయకుడు ముత్యాల యాదిరెడ్డి**

**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 25 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా రైతు సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు కొంతం మాధవరెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రభులింగం సోమవారం అబ్దుల్లాపూర్ మెట్టు రెవెన్యూ కార్యాలయంలో రైతులందరికీ యూరియాను సకాలంలో అందించాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఐ రాష్ట్ర నాయకులు ముత్యాల యాదిరెడ్డి మాట్లాడుతూ పలు పంటల సాగు ముమ్మరంగా కొనసాగుతున్న సమయంలో యూరియా కొరత వలన రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఇలా ఆందోళన ఉధృతమై ఎక్కడికక్కడ ఆందోళనకు దిగుతున్నారని, ఒక యూరియా బస్తా కోసం ఎదురు చూడవలసిన దుస్థితి ఏర్పడుతుందన్నారు. ఏప్రిల్ ఆగస్టు మధ్యకాలంలో కేంద్ర



ప్రభుత్వం కేటాయించిన యూరియా కోటాలో దాదాపు మూడు లక్షల టన్నుల యూరియా రాష్ట్రానికి అందలేదని, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి చెబుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం వైఫల్యంతోనే రైతులకు యూరియా అందడం లేదన్నారు. యూరియా కొరతను అధిగమించేందుకు కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని రైతులందరికీ యూరియా అందుబాటులో ఉంచాలన్నారు. ఈ సందర్భంగా వారు రెవెన్యూ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ అబ్దుల్లాపూర్ మెట్టు మండల కార్యదర్శి అజ్మీర్, ఉపాధ్యక్షులు నారాయణరెడ్డి అబ్దుల్లాపూర్ మెట్టు మండలం సహాయ కార్యదర్శి కేతురాజు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కారం చేసి న్యాయం చేయాలి

**ఆదిభట్ల పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన రాచకొండ సి పి సుధీర్ బాబు**




**మహేశ్వరం, ఆగస్ట్ 25,(ప్రజా జ్యోతి)** వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కారం చేసి న్యాయం చేయాలని రాచకొండ సి పి సుధీర్ బాబు అన్నారు. సోమవారం నాడు ఆదిభట్ల పోలీసు స్టేషన్ ను సుధీర్ బాబు ఐ పి ఎస్ కమీషనర్ ఆఫ్ పోలీసు, రాచకొండ ఆకస్మిక తనిఖీ చేసి పోలీసు స్టేషన్ వర్టికల్ ఫంక్షనింగ్ ఫిర్యాదు దారుల పట్ల మర్యాదలతో మసలుకోవాలని వారి ఫిర్యాదు లకు తక్షణ న్యాయం చేయాలని, పోలీసు స్టాఫ్ విధుల పట్ల నిర్లక్షం చేయరాదు అని పోలీసు ఇమేజ్ ని సమాజంలో పెంచే విధంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని అన్నారు. రాబోవు గణేశ్ నవరాత్రుల సంధర్భంగా పటిష్ఠ మైన బందో బస్ ఏర్పాటు చేసి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా విధులు నిర్వర్తించి నిమజ్జన ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా అన్నీ చర్యలు తీసుకోవాలి అని సూచించారు. పోలీసు స్టేషన్ లో నమోదు అయిన కేసుల పురోగతి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం డీసీపీ సునీత రెడ్డి, ఇబ్రహీంపట్నం ఏసిపి రాజు, ఆదిభట్ల సీఐ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మండప షెడ్డును ప్రారంభించిన రాగం నాగేందర్ యాదవ్

**సిద్ధి వినాయక షెడ్ దాత హరికుమార్**

**శేరిలింగంపల్లి, ఆగస్ట్ 25 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ డివిజన్ లోగల శివాజీ నగర్ లో సిద్ధి వినాయక యూత్,షెడ్ దాత హరి కుమార్ వారి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వేద పండితులచే పూజలు నిర్వహించి సాంప్రదాయబద్ధంగా వినాయక మండపాన్ని కార్పొరేటర్ ప్రారంభించారు. అనంతరం



కార్పొరేటర్ మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి డివిజన్ లోని ప్రతి కాలనీని అభివృద్ధి పరచడంతో పాటు ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల నిర్వాహనకు కావాల్సిన సౌకర్యాలను కల్పిస్తున్నట్లు తెలిపారు.శివాజీ నగర్ లో ఏర్పాటు చేసిన వినాయక మండపం స్థానికవాసులకు ఆధ్యాత్మిక కేంద్రంగానే కాకుండా సామాజిక కార్యక్రమాల నిర్వాహనకు కూడా అనువైన స్థలంగా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హరి కుమార్,హుస్సేన్ యాదవ్, ప్రదీప్ యాదవ్, రాములు, శ్రీను ముదిరాజ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, దేవులపల్లి శ్రీకాంత్, సుభాష్ రాథోడ్,కృష్ణ రెడ్డి, రమేష్,రాజు ముదిరాజ్, రంగస్వామి యాదవ్, రాము,నవీన్ యాదవ్ ,నరసింహ,అలీ,చందు, వేణు రెడ్డి,మహేష్, వినయ్, సిద్ధి వినాయక యూత్ సభ్యులు స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎండీసీ హైదరాబాద్ మారథాన్ చారిటీ కార్యక్రమం

### ఇథియోపియా రన్నర్లు నచికేత తపోవన్ సందర్శనం

### ఎన్ఎండీసీ హైదరాబాద్ మారథాన్ ఫండ్రైజింగ్ ప్లాట్ఫారమ్ ద్వారా నచికేత తపోవన్ రూ.12 లక్షలు సేకరించింది



**హైదరాబాద్, ఆగస్టు 25, 2025:** ఎన్ఎండీసీ హైదరాబాద్ మారథాన్ యొక్క ప్రాధాన్యం చారిటీకి కొనసాగుతూనే ఉంది. హైదరాబాద్ రన్నర్స్ సొసైటీ ఆధ్వర్యంలో జరుగుతున్న 14వ ఎడిషన్లో భాగంగా, ఇథియోపియా నుండి వచ్చిన అంతర్జాతీయ ఎలైట్ అథ్లెట్లు కవూరి హిల్స్, మాధాపూర్లో ఉన్న చారిటీ భాగస్వామి నచికేత తపోవన్ను సందర్శించారు. నచికేత తపోవన్ వెనుకబడిన మరియు అణగారిన వర్గాలకు నాణ్యమైన విద్య, మానవీయ విలువలు అందిస్తూ సమాజ కోసం కృషి చేస్తోంది.నచికేత తపోవన్ విద్యార్థులు అథ్లెట్లను సాంప్రదాయ పద్ధతిలో స్వాగతించి, విద్యార్థులు చేసిన వెల్కమ్ స్పీచ్ ఆకర్షణీయమైన యోగా ప్రదర్శనతో వారిని అలరించారు. ఇథియోపియా ఎలైట్ రన్నర్లు కులి చిమ్డెసా,త్సేగా హైలీ,గడ్డిస్సా తజెబె,



అసెఫ్ఫా బులిలతో పాటు హైదరాబాద్ రన్నర్స్ సొసైటీకి చెందిన విశ్వనాథ్ జోగిని,స్మితా చామ్లింగ్, దివాకర్ హాజరయ్యారు. కేబినెహ్ కేలెబ్ కేబా అనువాదం సౌకర్యం కల్పించారు. అథ్లెట్లు తమ వ్యక్తిగత అనుభవాలను పంచుకుంటూ క్రమశిక్షణ, పట్టుదల, సానుకూల దృక్పథం ప్రాధాన్యతను తెలియజేసి, పిల్లలకు ఆశాజనక భవిష్యత్తు కోసం ప్రేరణనిచ్చారు.

విశ్వనాథ్ జోగిని, ఎన్ఎండీసీ హైదరాబాద్ మారథాన్ చారిటీ లీడ్, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, విఫలం కావడం సహజం, కానీ దాన్ని అధిగమించే శక్తి, సంకల్పమే జీవితంలో ముఖ్యమని ప్రేరణాత్మకంగా చెప్పారు. అలాగే శారీరక దృఢత్వం మానసిక దృఢత్వాన్ని పెంపొందిస్తుందని, క్రమమైన వ్యాయామం ఎంతో అవసరం అని వివరించారు.ఎన్ఎండీసీ హైదరాబాద్ మారథాన్ ఫండ్రైజింగ్ ప్లాట్ఫారమ్ ద్వారా నచికేత తపోవన్ రూ.12 లక్షలు సేకరించింది.ఈ సాయాన్ని యాప్ అసోసియేషన్ ప్రైవేట్ లిమిటెడ్, సెరీన్ కౌంటీ రన్నర్స్ ఎంపవర్ సపోర్ట్, నచికేత తపోవనానికి ఆలమ్ బీడీఎల్ వాలంటీర్ వంటి కార్పొరేట్లు,కమ్యూనిటీ గ్రూపులు మరియు అనేకమంది వ్యక్తిగత దాతలు అందించారు. 2025 సెప్టెంబర్ 15 వరకు మారథాన్ వెబ్సైట్లో చారిటీ డొనేషన్లు అందుబాటులో ఉంటాయి. పి. వసుందర రెడ్డి, నచికేత తపోవన్ వ్యవస్థాపకురాలు, స్వామి నచికేతానంద, వీణ,ఉపాధ్యాయులు ఇతర సభ్యులతో కలిసి, హైదరాబాద్ రన్నర్స్ సొసైటీ, ఎన్ఎండీసీ హైదరాబాద్ మారథాన్,సందర్శించిన ఎలైట్ అథ్లెట్లకు కృతజ్ఞతలు తెలిపారు. మారథాన్ ద్వారా జరుగుతున్న ఈ దాతృత్వ కార్యక్రమాలు సమాజంలో గణనీయమైన సానుకూల ప్రభావం చూపుతున్నాయని పేర్కొన్నారు.

---

## యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి







**మోమిన్ పెట్ ఆగస్టు 25 (ప్రజా జ్యోతి)**

యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని మోమిన్ పెట్ సొసైటీ చైర్మన్ బంద విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. మోమిన్ పేట్ మండలం పరిధిలో లోని టేకులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 69వ కబడ్డీ పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని విద్యార్థి విద్యార్థులను కోరారు. క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు దేహదారుఢ్యం పెంపొందుతుందని అన్నారు. టేకులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇలాంటి జోనల్ స్థాయి క్రీడలు సెలెక్ట్ కావడం ఎంతో సంతోషంగా ఉన్నాయ్ అన్నారు. మండల జిల్లా స్థాయి క్రీడలను ఆడుకోవాలని అనువైన స్థలం ఉందని అన్నారు. జోనల్ స్థాయిలో మర్పల్లి. మోమిన్ పెట్. బంటారం మండలాలలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు అండర్ 14/17 బాల బాలికల కబడ్డీ క్రీడల్లో ఆడారు. సుమారు మూడు మండలాల నుండి 55 జట్ల కబడ్డీ టీములు పాల్గొన్నాయ అని అన్నారు. జోనల్ స్థాయిలో గెలుపొందిన జట్లను జిల్లా స్థాయికి పంపించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులకు భోజన మంచినీటి సౌకర్యాలను కల్పించిన సొసైటీ చైర్మన్ బండా విష్ణువర్ధన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ప్రధాన ఉపాధ్యాయుడు శంకర్ అభినందన అభినందించారు.

ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు మల్లేశం. అంజిలయ్య. ప్రధానోపాధ్యాయులు. గౌరీ శంకర్. శ్రీనివాస్ రెడ్డి. శంకర్.పి డి వసంత్. ఉపాధ్యాయులు సుధాకర్. రాజ్ కుమార్. మహేందర్. నాగేశ్వర్. రమేష్. రాఘవేందర్. అశోక్.

పీఈటి ను సురేష్. ఉప సర్పంచ్ మాజీ రైస్.ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పీఈటిలు విద్యార్థులు. పాల్గొన్నారు

## ప్రభుత్వం కీలక నిర్ణయం గణేష్ మండపాలకు ఫ్రీ కరెంట్




**శేరిలింగంపల్లి,ఆగస్ట్ 25 (ప్రజాజ్యోతి):** తెలంగాణలో గణేష్ మండపాల నిర్వాహకులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసే గణేష్ మండపాలకు, దసరా సందర్భంగా ఏర్పాటు చేసే దుర్గా మాత మండపాలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని నిర్ణయించినట్లు ప్రభుత్వం ప్రకటించింది. మండపాలను తాత్కాలికంగా మాత్రమే ఏర్పాటు చేసుకోవాలని, విద్యుత్, అగ్ని ప్రమాదాలు జరగకుండా భద్రతా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు పోలీసులు ఇప్పటికే స్పష్టం చేసిన సంగతి తెలిసిందే.మండపాల వద్ద ఇసుక సంచులు, నీటి డ్రమ్ములు ఏర్పాటు చేసుకోవాలని పోలీసులు సూచించారు. పీవోపీ విగ్రహాలు కాకుండా మట్టి విగ్రహాలను పెట్టి పర్యావరణానికి పరిరక్షణకు కృషి చేయాలన్నారు. నిమజ్జన చివరి రోజున రద్దీని తగ్గించేందుకు మూడు లేదా 5, 7రోజున నిమజ్జనం చేసుకునే విధంగా ప్లాన్ చేసుకోవాలన్నారు. ఫిట్ నెస్ ఉన్న వాహనాలను మాత్రమే నిమజ్జనానికి ఉపయోగించాలన్నారు. ముందస్తు అనుమతులతో మాత్రమే సౌండ్ సిస్టమ్ ఏర్పాటు చేసుకోవాలని, డీజేలకు అనుమతి లేదన్నారు.మతపరమైన ప్రదేశాల వద్ద జెండాలు, పోస్టర్లు, బ్యానర్లు ఉంచకూడదని, రద్దీగా ఉండే ప్రాంతాల్లో డ్రోన్లు నిషేధమని స్పష్టం చేశారు. విరాళాలు స్వచ్ఛందంగా మాత్రమే తీసుకోవాలన్నారు. అలాగే మండలాల వద్ద మద్యం సేవించడం, జూదం వంటి ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. 10వ రోజు నిమజ్జనంతో పాటు మిలాద్-ఉన్ -నబీ ఉండడంతో శాంతిభద్రతలపై పోలీసు సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.

# శ్రీ చైతన్య ప్రైవేట్ పాఠశాలను వెంటనే సీజ్ చెయ్యాలి

**నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న 9వ తరగతి**

**సీజ్ చేయాలని జిల్లా విద్యాధికారి నుండి ఆదేశాలున్న చర్యలు తీసుకోలేని మండల విద్యాధికారి**

**సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటయ్య డిమాండ్**




**పరిగి, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి) :** పరిగి పట్టణంలోని శ్రీ చైతన్య ప్రైవేటు పాఠశాల 9వ తరగతిని నిర్వహించడానికి ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకున్న నిబంధనలకు వ్యతిరేకంగా 9వ తరగతిని నిర్వహిస్తూ, విద్యార్థుల నుండి ఫీజు 40–50 వేల రూపాయలు అధిక ఫీజులు వసూలు చేస్తున్న శ్రీ చైతన్య పాఠశాలను వెంటనే సీజ్ చేయాలని నేడు సిపిఎం, ఎస్ఎఫ్ఐ, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పరిగి




మండల విద్యాధికారి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వెంకటయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సి.అనిల్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హెచ్. సత్తయ్య మాట్లాడుతూ పరిగి పట్టణంలోని శ్రీ చైతన్య ప్రైవేట్ పాఠశాల పరిగి పట్టణంలో 2024–2025 సంవత్సరాల నుండి ప్రైమరీ నుండి 8వ తరగతి వరకు మాత్రమే అనుమతులు పొందిందని కాని ఈ సంవత్సరం మాత్రం ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు పొందకుండా 9వ తరగతిని కూడా యాజమాన్యం నిబంధనలకు వ్యతిరేక ంగా కొనసాగిస్తుందని అన్నారు. ఈ విషయం పై గత నెలలో విద్యార్థి, ప్రజా సంఘాలు జిల్లా విద్యధికారికి పిర్యాదు చేశారని, ఆ పిర్యాదుకు స్పందించిన జిల్లా విద్యాధికారి వెంటనే శ్రీ చైతన్య పాఠశాలను సందర్శించి అనుమతి లేని తొమ్మిదవ తరగతిని సీజ్ చేయాలని 2025జులై 10 న పరిగి మండల విద్యాధికారికి ప్రొసీడింగ్ ఆర్డర్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. సీజ్ చేయాలని ప్రొసీడింగ్స్ ఆర్డర్ ఉన్న పరిగి మండల విద్యాధికారి ఎందుకు సీజ్ చేయడం లేదని దీని వెనుక మతలబ్ ఏమిటని ప్రశ్నించారు. కేవలం పాఠశాలకు నోటీసులు ఇచ్చి చేతులు దులుపు కున్నారా..? ఇంకేమైనా చేశారా అని మండిపడ్డారు.

పరిగి ఎంఈఓ నిర్లక్ష్యంపై పూర్తి స్థాయి విచారణ జరిపి అతనిపై కూడా చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా వెంటనే శ్రీ చైతన్య పాఠశాలలో నిబంధనలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న 9వ తరగతిని సీజ్ చేసి, అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాల పై చట్టపరమైన చర్యలు తీసుకోని, శ్రీ చైతన్య పాఠశాలలో ప్రస్తుతం 9వ తరగతి చదువుతున్న విద్యార్థుల ను వేరే పాఠశాలకు మార్చి వారి ఖర్చులు అన్ని శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం భరించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల పోరాటం తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహిపాల్ రెడ్డి,రఘురాం, సత్యయ్య, లాలప్ప, రాంచంద్రయ్య, శివ,చింటూ, నవీన్, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

## శారీరక, మానసిక దృఢత్వానికి క్రీడలు దోహదం







**ట్రస్మా రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గోనె హనుమంత్ రెడ్డి**

**జీనియస్ గ్రామర్ స్కూల్ లో ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్ మీట్**

**శామీర్ పేట్, ఆగస్టు 25,(ప్రజాజ్యోతి)** శారీరక, మానసిక దృఢత్వానికి క్రీడలు దోహదపడతాయని ట్రస్మా రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్, (విజ్ఞాన్ భారతి గ్రూప్ ఆఫ్ స్కూల్ తుంకుంట) గోనె హనుమంత్ రెడ్డి అన్నారు.సోమవారం మూడుచింతల పల్లి మున్సిపాలిటీ పరిధి జగన్ గూడ లోని జీనియస్ గ్రామర్ హై స్కూల్ కరస్పాండెంట్ జకముకల కృష్ణారెడ్డి, ప్రిన్సిపల్ కల్పనా రెడ్డి ఆధ్వర్యంలో ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ట్రస్మా రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గోనె హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ..జీనియస్ గ్రామర్ హై స్కూల్ యాజమాన్యం క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహిస్తుందన్నారు.విద్యార్థులలోని క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఈ వేదిక దోహదపడుతుందన్నారు.ఉమ్మడి మండలంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్, విజ్ఞాన్ భారతి, విజన్ హై స్కూల్, శ్రీ చైతన్య, జైన్ హెరిటేజ్, జీనియస్ హై స్కూల్ పాఠశాల విద్యార్థులు కబడ్డీ, వాలీబాల్, ఖో. ఖో క్రీడలో పాల్గొని ప్రతిబ చాటాయని జీనియస్ గ్రామర్ హై స్కూల్ కరస్పాండెంట్ జకముకల కృష్ణారెడ్డి పేర్కొన్నారు.

కబడ్డీ ఆట బాలికలలో మొదటి స్థానం జైన్ హెరిటేజ్ హై స్కూల్,రెండవ స్థానం విజన్ హై స్కూల్,కబడ్డీలో బాలుర మొదటి స్థానం కృష్ణవేణి టాలెంట్ హై స్కూల్, రెండవ స్థానం జీనియస్ గ్రామర్ హై స్కూల్, ఖో ఖో మొదటి స్థానం బాలికలలో జీనియస్ గ్రామర్ హై స్కూల్, రెండవ స్థానం శ్రీ చైతన్య స్కూల్, ఖో ఖో బాలుర మొదటి స్థానం జీనియస్ గ్రామర్ హై స్కూల్, రెండవ స్థానం విజ్ఞాన్ భారతి హై స్కూల్, వాలీబాల్ బాలికలలో మొదటి స్థానం శ్రీటీ చైతన్య,

రెండవ స్థానం జైన్ హెరిటేజ్,బాలురు మొదటి స్థానం జీనియస్ గ్రామర్ హై స్కూల్, రెండవ స్థానం శ్రీటీ చైతన్య హై స్కూల్ విద్యార్థులు గెలుపొందినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో మేడ్చల్ జిల్లా ప్రయివేట్ పాఠశాలల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,

విజ్ఞాన్ భారతి గ్రూప్ ఆఫ్ స్కూల్ తూముకుంట కరస్పాండెంట్ జంగారెడ్డి, జీనియస్ గ్రామర్ హైస్కూల్ వైస్ ప్రిన్సిపాల్ ఆంటోని ఎడ్విన్,

ఉపాధ్యాయులు, పీఈటీ కోచ్ లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ్ మున్సిపాలిటీకి ప్రతి ఒక్కరు సహకరించాలి

**బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర**

**2వ డివిజన్ క్వారీ వెల్ హెమ్స్ లో తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త పై అవగాహన**

**అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించిన కమిషనర్ శరత్ చంద్ర**



**రాజేంద్రనగర్, ఆగస్టు 25 (ప్రజా జ్యోతి)** స్వచ్ఛ్ మున్సిపాలిటీకి ప్రతి ఒక్కరూ సహకరించాలని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న 100 రోజుల ప్రణాళికలో భాగంగా సోమవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 2వ డివిజన్ క్వారీ వెల్ హెమ్స్ లో తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త పై అవగాహన,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించి బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అవసరమైన సలహాలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. అభివృద్ధి పనులలో ఎక్కడైనా నాణ్యత లోపాలు చేసినట్లు గుర్తిస్తే చర్యలు తప్పవన్నారు.ప్రతి ఒక్కరు ఇండ్లలోని చెత్తను తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్తగా మూడు డబ్బాలలో వేరు చేసి మున్సిపల్ కార్యాలయం నుండి వచ్చే చెత్త ఆటోలలో మాత్రమే వేయాలన్నారు. చెత్త బండ్లలో కాకుండా రోడ్డు పక్కన బయట ఎవరైనా చెత్తని వేస్తే జరిమానా విధించడం జరుగుతుందన్నారు. వ్యాపార సముదాయ యజమానులు కూడా చెత్తను క్రమం తప్పకుండా చెత్త బండ్లోనే వేయాలన్నారు.ప్రతి ఒక్కరు ఇంటి పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు, చెత్త లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ యాదయ్య, ఏఈఈ రాజ్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి, వార్డు ఆఫీసర్,

వర్క్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు, శానిటరీ జవాన్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

